



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
బుధవారం 18 జూన్ 2025


# చంద్రన్నతోనే భరోసా, నమ్మకం

### అవినీతి, విధ్వంసానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్‌రెడ్డి
### మహిళలు, కుటుంబంలో తల్లి, చెల్లి అంటే గౌరవం లేదు
### కూటమి ఏడాది పాలనపై ప్రజా స్పందన చూసి ఓర్వలేనితనం
### జగన్‌రెడ్డి అండ్ సైకో టీం సరికొత్త డ్రామాలు: ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: అవినీతికి మోసానికి విధ్వంసానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్‌రెడ్డి అని మహిళలంటే గౌరవం లేని పార్టీ వైకాపా అని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. ఎవరు నమ్మకం ఎవరు అపనమ్మకం అనేది జగన్ రెడ్డి కుటుంబంలో చెల్లిని, తల్లిని అడిగినా చెబుతారని దుయ్యబట్టారు. జగనన్న అంటేనే మోసం చంద్రన్న అంటేనే భరోసా అని అన్నారు. ఈ ఏడాది కూటమి ప్రభుత్వం పాలనపై ప్రజా స్పందన చూసి ఓర్వలేని కొందరు ఇలాంటి దుష్ప్రచారాలకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్లు అధికారంలో ఉండి ప్రజలను మోసం చేసి, విశ్వాసం కోల్పోయి ప్రతిపక్ష హెూదా కూడా లేకుండా ప్రజలు తీర్పునిచ్చారన్నారు. ఐదేళ్ల అధికారంలో దోచుకొని దాచుకొని జైళ్ళదారి పడుతున్న జగన్‌రెడ్డి అండ్ సైకో టీం సరికొత్త డ్రామాలకు తెర లేపుతున్నారని ధ్వజమెత్తారు. జగన్ టీంలో మిగిలిన బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి జగన్ రెడ్డికి వత్తాసు పలుకుతూ ఇలాంటి



పుస్తకాలు విడుదల చేయడం దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టుందని ఎద్దేవా చేశారు. ఐదేళ్లలో ప్రజలకు చేసిన మోసాలు ఇంకా మర్చిపోలేదని, అమరావతి రాజధానికి రాష్ట్ర ప్రజల సాక్షిగా అసెంబ్లీలో జై కొట్టారని గద్దెనెక్కాక మూడు రాజధానులు ఆట మొదలుపెట్టి రాష్ట్రాన్ని ముక్కలు చేసే ప్రయత్నం చేశారన్నారు. సూపర్ సిక్స్ ద్వారా ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వదం అమలు చేస్తూ ముందుకు వెళుతున్నామని, ఒక్క ఏడాది కాలంలోనే 2 వేలు పెన్షన్ పెంచి ఒకటో తేదీ క్రమం తప్పకుండా 4 వేలు పెన్షన్ అందజేస్తున్నట్టు తెలిపారు. క్రమం తప్పకుండా ఉద్యోగులకు జీతాలు, దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్, ఇప్పటికే మెగా డీఎస్సీ ద్వారా 17 వేల ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ అందజేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రమే డీఎస్సీ ద్వారా లక్షకుపైగా మన చంద్రన్న నిరుద్యోగులకు ఉద్యోగాలు అందజేశారని తెలిపారు. గత ఐదేళ్లలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన కంపెనీలను తిరిగి రాష్ట్రానికి రప్పించి పారిశ్రామిక అభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో మన ఆస్తులను దోచుకునేందుకు వేస్తే ఆ ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేసుకోగలిగామన్నారు. బీసీలకు, ఎస్సీలకు, ఎస్టీలకు, డ్వాక్రా మహిళలకు ఇలా అన్ని వర్గాల ప్రజలకు అండగా మన కూటమి ప్రభుత్వం జన రంజకంగా పాలన సాగిస్తుంటే ఫ్రస్ట్రేషన్‌తో ఉన్న జగన్ అండ్ సైకో బ్యాచ్ దుష్ప్రచారాలు చేస్తుంటే ప్రజలు తిప్పి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు.



ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ కెసి వేణుగోపాల్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇతర కమిటీ సభ్యులు.





## కోట్ల విలువైన ప్రభుత్వ భూమికి

# అధికార అండ

### తూర్పుకోడిగుడ్లపాడు సర్వే నెం.110లో పదెకరాలు కబ్జాకు యత్నం
### రాత్రివేళలో ముళ్లచెట్లు తొలగించి దోజర్లతో కట్టలేసిన వైనం
### తెదేపా హయాంలో నిషేధిత జాబితాలో చేర్చిన ప్రభుత్వ భూములే లక్ష్యం
### గ్రామస్తుల ఫిర్యాదుతో తహసీల్దార్ పరిశీలన
### ఆక్రమణలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరిక

పామూరు, మేజర్‌న్యూస్: కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని అధికార పార్టీ అండతో కబ్జా చేసేందుకు పావులు కదిలాయి. పామూరు మండలం తూర్పుకోడిగుడ్లపాడులోని సర్వే నెంబర్ 110లో ఉన్న 160 ఎకరాల ప్రభుత్వ భూమిలో పది ఎకరాలను రాత్రి వేళ ముళ్ల చెట్లు తొలగించి, జెసిబిల సహాయంతో కట్టలు వేసే యత్నం జరిగింది. 167బి జాతీయ రహదారి పరిసరాల్లో భూముల ధరలు పెరిగిన నేపథ్యంలో అధికార పార్టీకి చెందిన నేత ఆదేశాలతో వర్గీయులు ఈ భూమిపై కన్నేశారు. అసైన్‌మెంట్ కమిటీ ఆమోదం లేకుండా ఇచ్చిన పట్టాలను రద్దు చేసింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రభుత్వ భూములను నిషేధిత జాబితాలో చేర్చారు. అలాంటి భూములను ఇప్పుడు ఎవరి అండతో ఆక్రమించే ప్రయత్నం చేశారన్న వాదన ప్రజల్లో వినిపిస్తోంది. ఈ తతంగం అధికార పార్టీ ముఖ్యనేత కన్నుసన్నల్లోనే నడుస్తోందనే వదంతులు బలంగా వినిపిస్తున్నాయి. గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో తహసీల్దార్ వాసుదేవరావు ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ సంఘటన స్థలాన్ని పరిశీలించి ఇది పూర్తిగా ప్రభుత్వ భూమి అని స్పష్టం చేశారు. అక్రమంగా వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అసైన్మెంట్ కమిటీ లేకుండానే గతంలో ఎలా పట్టాలు మంజూరు చేశారన్నదానిపై అధికారుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



## విద్యార్ధులకు యోగా శిక్షణ ఇవ్వాలి

### 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతంపై ప్రత్యేక దృష్టి సారించాలి
### వీడియో కాన్ఫరెన్స్‌లో పాఠశాల విద్యా కమిషనర్ విజయరామరాజు దిశా నిర్ధేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా పాల్గొనే విద్యార్థులకు ఈనెల 21న అవసరమైన శిక్షణ ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పాఠశాల విద్య కమిషనర్ వి.విజయరామరాజు చెప్పారు. మంగళవారం రాష్ట్ర కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాతో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయరామరాజు మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో ఈనెల 18, 19, 20 తేదీల్లో ప్రతిరోజు సాయంత్రం ఒక గంట సేపు యోగాసనాలు సాధన చేయించాలని చెప్పారు. ఆయా విషయాలపై మండల స్థాయి ప్రత్యేక అధికారులతో టెలి కాన్ఫరెన్ నిర్వహించి దిశా నిర్దేశం చేయాలని కలెక్టర్లకు సూచించారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ప్రతి పాఠశాలలో మూడు రోజుల యోగా శిక్షణ

## విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు





సూర్యా ప్రతినిధి బాపట్ల: జిల్లాలో అన్ని పాఠశాలలను యోగ శాలలుగా మార్చాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ రామరాజు జిల్లా కలెక్టర్లకు సూచించారు. మంగళవారం అమరావతి సచివాలయం నుండి పాఠశాల విద్యశాఖ డైరెక్టర్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది, పదవ తరగతి, ఐటిఐ, ఇంటర్మీడియట్, డిగ్రీ అపై విద్యార్థులు యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేటట్లు చూడాలన్నారు. జూన్ 21న అన్ని విద్యాలయాల్లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించాలన్నారు. కార్యక్రమానికి సంబంధించి ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని సచివాలయల్లో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఈ నెల 17,18,19 తేదీలలో విద్యార్థులకు యోగ పై ట్రైనింగ్ ఇవ్వాలన్నారు. ట్రైనింగ్ అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్ మంజూరు చేయాలన్నారు. తల్లికి వందనం అందని కుటుంబాలకు టెక్నికల్ సమస్యలు ఎదురైతే క్లియర్ చేసే విధంగా అధికారులు సూచనలు చేయాలని ఆయన చెప్పారు. బాపట్ల జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు బెంచీలు బహుకరించిన కోరమండల్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ భారతీయ వ్యవసాయ రసాయనాల సంస్థ విజయవాడ బ్రాంచ్ ఉద్యోగుల సహకారంతో స్థానిక ఎవివి ఉన్నత పాఠశాల కు 25 బెంచీలు బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎడ్ల సత్యవతి ఆహ్వానం మేరకు మంగళవారం ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన బెంచీల తరగతి గదిని ప్రారంభించారు పాఠశాల కరస్పాండెంట్ పులిపాక రఘురామ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వ సహకారంతోపాటుగా దాతలు సహకారం అందించడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుంది అని తెలియజేశారు. పాఠశాల అభివృద్ధికి దాతల సహకారానికి కృషిచేసిన జూనియర్ అసిస్టెంట్ ఎ. నాగరాజ కుమారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గొప్ప మాతృమూర్తి జీజాబాయి: బండ్రెడ్డి రజని



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: భరత జాతి సాంస్కృతిక చరిత్రలో గొప్ప మాతృ మూర్తి అయినటువంటి శ్రీ వీర మాత జిజా బాయి వర్ధంతి సందర్భంగా మంగళవారం బాపట్ల పట్టణంలో ని భీమావారిపాలెం లో బండ్రెడ్డి రజని సభ్యులు తో కలిసి జిజా బాయి చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రజని మాట్లాడుతూ జిజా బాయి స్త్రీ శక్తిని నలుదిశల చాటారని మన సంస్కృతి కోసం ఎంతో కృషి చేసారని వివరించారు. చరిత్ర పుటల్లో కనిపించే ఓ గొప్ప తల్లి జిజాబాయి. కొడుకుని వీరుణ్ని చేసిన వీరమాత. జిజాబాయి పదిహేడో శతాబ్దంలోనే ఆ నినాదాన్ని ఆచరించి చూపించింది. జిజాబాయి షాజీ భాంస్లే (జనవరి 12, 1598 – జూన్ 17, 1674) క్షత్రియ కులావతంశశ్రీ రాజా శివఛ్ఛత్ర పతి శివాజీకి తల్లిగా జనబాహుళ్యంలో ప్రసిద్ధి చెందినది అని తెలియజే శా రు. కార్యక్రమంలో భీమావారిపాలెం ప్రాంత మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీరామ వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం



అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ వద్ద గల శ్రీ రామ వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం, నూతన వస్త్రముల వితరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. కాకానిపాలెం కు చెందిన గోరంట్ల వివేక్ ఆస్ట్రేలియాలో కొత్తగా ఉద్యోగంలో చేరిన సందర్భంగా, వారి తల్లి తండ్రులు గోరంట్ల మస్తాన్ రావు, కళ్యాణి దంపతులు వృద్ధులకు అన్న దానం చేసి వారికి నూతన వస్త్రములు అందచేశారు. ఆశ్రమ నిర్వాహకులు రావూరి రంగయ్య దాతలకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు, ఆశ్రమంలోని వృద్ధులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌ని కలసిన వైసిపి నేతలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలం నూతన తహశీల్దార్ సిహెచ్.అశోక్ రెడ్డిని వైయస్సార్సీపి మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో గుమ్మ యల్లేసు, మాజీ సర్పంచ్ యక్కంటి లింగారెడ్డి, ఉప సర్పంచ్ దూదేకుల రసూల్, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## మహిళా పోలీసులు క్షేత్రస్థాయిలో పని చేయాలి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: బాలలకు ఉన్న చట్టాల హక్కుల పైన అవగాహన కల్పించాల్సిన బాధ్యత మహిళా పోలీసులపై ఉందని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జాతీయ పురస్కార గ్రహీత (మూడుసార్లు) బివి సాగర్ పేర్కొన్నారు. బుధవారం తాళ్లూరు పోలీస్ స్టేషన్లో తాళ్లూరు ఎస్సై ఎం మల్లికార్జున రావు ఆధ్వర్యంలో మహిళా పోలీసులకు ఏర్పాటుచేసిన బాలల హక్కులు చట్టాల పైన అవగాహన కార్యక్రమం లో పాల్గొన్నారు. బివి సాగర్ మాట్లాడుతూ గ్రామాల్లో తెలియని బాలికల పైన లైంగిక దోపిడీ వేధింపులు గురవుతున్నారని వాటిని క్షేత్ర స్థాయిలో అరికట్టాలి. క్షేత్రస్థాయిలో బాలల కున్న చట్టాల హక్కుల పైన పాఠశాలలో కళాశాలలో గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి అని ఆయన అన్నారు. మాదక ద్రవ్యాల మత్తులో లైంగిక దాడులకు పాల్పడుతున్నారని ఇది చాలా హేయమైన చర్యని దీని మనందరం ఖండించాలని ఆయన తెలిపారు. ఎస్సై మల్లికార్జున మాట్లాడుతూ గ్రామాల్లో బాల్యవాహల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎవరికైనా బాల్యోహాలు చేస్తున్నట్లుగా మీ దృష్టికి వచ్చినట్లే అయితే తక్షణం ఐసిడిఎస్, రెవెన్యూ పోలీస్ సిబ్బందికి తెలియజేసి ఆ బాల్య వివాహ నిలుపుదల వారు బాల్యవాహల వల్ల కలుగు నష్టాల పైన ప్రజలకు అవగాహన కలిగించి బాలల హక్కులకు భంగం కలగకుండా చూడాలని మహిళలు బాలల అక్రమ రవాణా నిర్మూల కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట పంటల సాగుతో అధిక ప్రయోజనాలు





అద్దంకి, మేజర్‌న్యూస్: పచ్చిరొట్ట పంటల సాగుతో అధిక ప్రయోజనాలు చేకూరుతాయని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ అన్నారు. మండలంలోని ధర్మవరం, శంఖవరప్పాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఓ మాట్లాడుతూ పచ్చిరొట్ట సాగుతో భూసారం పెరుగుతుందన్నారు. 20 రకాల విత్తనాలు కలిపిన కిట్లు రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. దీని వలన 35 నుండి 45 టన్నుల పచ్చిరొట్ట ఎరువు తయారు అవుతుందని దీని వలన భూమిలో కర్బన శాతం పెరుగుతుందన్నారు. ధర్మవరంలో బెండ తోటను పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు రోజీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిషనర్‌ను కలసిన టిడిపి నేతలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ నూతన కమిషనర్ రమణ బాబుని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాలమేరకు టిడిపి పట్టణ అధ్యక్షులు సయ్యద్ షానీషా వలి ఆధ్వర్యంలో పట్టణ టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన కమిషనర్ కార్యాలయంలో కలిసి ఆయనను పూలమాల శాలువాతో సన్మానించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సహాయ సహకారాలు అందించాలని కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు టిడిపి నాయకులు కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బునబోయిన చంద్రశేఖర్ యాదవ్, టెక్కెమో నాగేశ్వరరావు, బిల్లా రమేష్, గర్రె సుబ్బారావు, షేక్షావలి, టీడీపీ నాయకులు పందిటి రజిని, జిల్లెల్ల సంపత్ కుమార్ రెడ్డి, బోయల కిషోర్ కుమార్, యస్‌సి సెల్ అధ్యక్షులు గుర్రం దానియేలు, గిద్దలూరు మద్దిలేటి, రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి దూదేకుల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కిట్స్ పంపిణీ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండలం లోని పెసర్లంక గ్రామం నందలి శ్రీ దేవభక్తుని కోటయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు ప్రభుత్వము ద్వారా పంపిణీ జరిగిన టెక్స్టుబుక్స్,నోటుబుక్స్, కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మండల పరిషత్ అధ్యక్షురాలు దాపూరి వెంకట లలిత మల్లేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు ఉదయభాస్కరిబాలాజీ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వింజమూరి పూర్ణ చంద్ర శేఖర్,ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల వ్యవసాయాధికారిగా చుక్కా విజయరాజు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: చిన్న సన్నకారు రైతుల అభివృద్ధికి అందుబాటులో ఉంటూ వ్యవసాయ అనుబంధ రంగాల ప్రభుత్వ పథకాలు, రాయితీలను రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రతి రైతుకు అందే విధంగా కృషి చేస్తానని నిజాంపట్నం మండల వ్యవసాయాధికారిగా చుక్కా విజయరాజు అన్నారు. మంగళవారం ఆయన సాధారణ బదలీల్లో భాగంగా నెల్లూరు జిల్లా, ఉదయగిరి వ్యవసాయాధికారిగా పనిచేస్తూ నిజాంపట్నం మండల వ్యవసాయాధికారిగా బాధ్యతలు చేపట్టారు. భూసారాన్ని పెంపొందించేందుకు 50 శాతం రాయితీపై జీలుగ, జనుము, పిల్లిపెసరలాంటి పచ్చిరొట్ట ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. పిఎం కిసాన్-అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హతగల 6856 మంది జాబితాను రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శిస్తున్నట్లు విజయరాజు తెలిపారు.

## క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పథకాలు విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసికుంటూ, విద్యార్థులు మంచి క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నిజాంపట్నం మండల విద్యాశాఖాధికారి జి. శేషగోపాలం అన్నారు. మంగళ వారం నిజాంపట్నం ఎక్స్ సర్వీస్‌మెన్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ కిట్లను ఆయన పంపిణీ చేసి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందించే పాఠ్యపుస్తకాలు, బ్యాగ్, షూస్, నోట్‌బుక్స్ సద్వినియోగం చేసికోవాలన్నారు. కార్యక్రమలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ గుడుమోలు రజని, ప్రధానోపాధ్యాయులు చుక్కా బాపయ్య, ఉపాధ్యాయులు షేక్ అరిఫున్నీసా, ఎం. శ్రీనివాసరావు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కందులవారిపల్లిలో మన్నే లక్ష్మమ్మకు రేపు కన్నీటి వీడ్కోలు

**అమ్మమ్మ కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన యారవ శ్రీనివాస్**



పామూరు, మేజర్‌న్యూస్: అమ్మమ్మ వాళ్ల ఊరికి రావడమే కాదు.. నేనున్నానని చెప్పి ఊరంతా తనవంతు సేవలందించాడు మనవడు. పామూరు మండలం కందులవారిపల్లిలో తెదేపా సీనియర్ నాయకురాలు మన్నే లక్ష్మమ్మ ఇటీవల మృతి చెందగా రేపు పెద్దకర్మ జరుగనుంది. ఈ నేపథ్యంలో మనవడు యారవ రమా శ్రీనివాస్ కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సేవాభావంతో ముందుండే వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. తన అమ్మమ్మ స్వగ్రామంలో తొలి రోజుల్లోనే గుడి, విద్యాలయ అభివృద్ధి, పిల్లలకు స్టేషనరీ, గ్రామ ప్రజలకు శుద్ధ జలనీరు ఇలా అన్ని రంగాల్లో సేవలందించారు. మా ఊరు మారాలి.. అమ్మమ్మ గర్వపడాలి అన్న సంకల్పంతో చిన్న వయస్సు నుంచే సేవాభావంతో తనవంతు సేవలందిస్తూ ప్రజలకు మరింతగా దగ్గరయ్యారు. అమ్మమ్మ పెద్దకర్మ కార్యక్రమానికి పలువురు రాజకీయ ప్రముఖులు, సామాజికవేత్తలు, కుటుంబ సభ్యులు హాజరుకానున్నారు.



## అసభ్యకర ప్రవర్తనపై అప్రమత్తత అవసరం: ఎస్సై

కొమరోలు, మేజర్‌న్యూస్: అసభ్యకరంగా ప్రవర్తించే వారిపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం బాలికలకు తప్పక ఉండాలని ఎస్సై జె.నాగరాజు తెలిపారు. స్థానిక సర్వైట్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాఠశాల హెచ్ఎం సిస్టర్ ర్యూబీ అధ్యక్షత వహించారు. ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కొంతమంది తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, సమాజంలో ఆకతాయిలు వారి ప్రవర్తన తీరు, బాలికల పట్ల వ్యవహరిస్తున్న తీరు అసభ్యకరంగా, ఇబ్బందికరంగా తయారైందని హెచ్చరించారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పిస్తూ, ఉపాధ్యాయులు విద్యార్థినుల ప్రవర్తనలో మార్పులను గమనించాలని తెలిపారు. బ్యాడ్ టచ్ అనే అవగాహనకు వచ్చిన వెంటనే 100 లేదా 1098 సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక పాఠశాల సిబ్బంది, మహిళా పోలీసులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.



## ఆటోడ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలి: ఎస్సై

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని ప్రమాదాలు జరగకుండా ఆటోడ్రైవర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై ఎం.వెంకటేశ్వరనాయక్ అన్నారు. మంగళవారం స్థానిక పోలీసు స్టేషనులో ఆటోడ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనాలకు సంబంధించి పత్రాలు అతివేగంగా వెళ్లరాదని పాఠశాలలు రద్దీ ప్రాంతాల్లో నెమ్మదిగా వెళ్లాలని, మద్యం మత్తులో డ్రైవింగ్ ప్రమాదకరమని, చట్టాన్ని అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటామని యూనిఫాం ధరించాలని సూచించారు.

## కొల్లూరుపాడు, రాజుపాలెం గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు పంచాయితీ పరిధిలోని కొల్లూరు పాడు,రాజుపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి డి.విజయ్ కుమార్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు 50శాతం రాయితీపై జీలుగులు, జనుములు పంపిణీ చేయటం జరుగుతుందని, ఖరీఫ్ సీజన్లో పచ్చిరొట్ట పైర్లుగా సాగు చేసుకునేందుకు రైతులకు ఉపయోగపడతాయని సూచించారు. ఆధార్ కార్డు, పొలం పాస్ పుస్తకం, సెల్ నెంబరు తీసుకొని రైతు సేవకేంద్రాల్లో పర్మిట్లు రాయించుకోవాలని చెప్పారు.

# పన్ను వసూళ్లకు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలి: కలెక్టర్

సూర్యా ప్రతినిధి బాపట్ల: వాణిజ్య పన్నులు ఎగవేతదారుల నుంచి పన్ను వసూలుకు అధికారులు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. వాణిజ్య పన్నులు, అనుబంధశాఖల అధికారులతో జిల్లాస్థాయి సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. చట్టబద్ధంగా వాణిజ్య పన్ను వసూలుపై యంత్రాంగం దృష్టి పెట్టాలని కలెక్టర్ చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.95.14 కోట్లు వాణిజ్య పన్ను వసూలు జరిగిందన్నారు. ప్రస్తుతం గణనీయంగా పన్ను వసూలు తగ్గడంపై ఆరా తీశారు. బాపట్ల జిల్లాలో అత్యధికంగా కాటన్ మిల్లులు, గ్రానైట్ పరిశ్రమ, ఆయిల్ మిల్లులు, ఆక్వా రంగానికి సంబంధించిన పరిశ్రమలపైనే వాణిజ్య పన్నులు అత్యధికంగా వసూలు అవుతున్నాయ న్నారు. రూ.50 లక్షలు టర్నోవర్ దాటిన వారంతా కచ్చితంగా జీఎస్టి చెల్లించాలన్నారు. వీటిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కరెంట్ అకౌంట్లకు సంబంధించిన బ్యాంకు ఖాతాల వివరాలను వాణిజ్య శాఖకు అందించాలన్నారు. తద్వారా వాణిజ్య పన్నులు వసూలుకు మార్గం సుగమమవుతుందన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులు,




విద్యా సంస్థలు, గ్రామపంచాయతీలు, జిల్లా పరిషత్ జీఎస్టి చెల్లిస్తేనే పునరుద్ధరణ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం కొనుగోలు చేసే ప్రతి అంశంలోను ఏపీ జీఎస్టీని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ద్వారా వివిధ నిర్మాణ రంగాల్లో అభివృద్ధి పనులు చేపట్టే గుత్తేదారులు బిల్లులు చేసినప్పుడే పన్ను చెల్లించేలా అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. గ్రానైట్ పరిశ్రమ నుంచి పన్నుల రూపంలో ప్రభుత్వానికి నష్టం జరుగుతోందని కలెక్టర్ చెప్పారు. గ్రానైట్ క్వారీలు, పరిశ్రమలు, రవాణాలో బోగస్ రిజిస్ట్రేషన్ల ద్వారా పన్నులు వసూలు కావడం లేదని తాజా సర్వేలో వెలుగులోకి వచ్చిందన్నారు. పన్నుల ఎగవేతను అరికట్టడానికి ప్రత్యేకంగా కమిటీలు ఏర్పాటు చేస్తామ న్నారు. అధికారుల సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా అక్రమాలను పూర్తి స్థాయిలో అరికడతామని తెలిపారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా జరిగే భూముల క్రయవిక్రయాలపై స్పష్టమైన వివరాలను నిక్కచ్చిగా వాణిజ్య శాఖకు అనుసంధానించాలన్నారు. తీర ప్రాంతాల్లోని రిసార్ట్స్ నిర్వహణ, ఆర్థిక లావాదేవీలపై పర్యాటకశాఖ, వాణిజ్య పనుల శాఖ సమన్వయంతో పనిచేయాల న్నారు. జీఎస్టీ చెల్లించకుండా గుత్తేదారులు పనిచేస్తున్నట్లు నిర్ధరణ అయితే వారిని బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆదేశించారు. పన్ను వసూళ్లపై అధికా రులు చర్యలు తీసుకోవాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో వాణిజ్య పన్నుల శాఖ సంయుక్త కమిషనర్ బి గీతా మాధురి, జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, జిల్లా వాణిజ్య పనుల శాఖ అధికారిని ఆర్ శ్రీదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కౌలు రైతులు పంట సాగు హక్కు పత్రాలు తీసుకోవాలి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పంట భూములను కౌలుకు తీసుకున్న రైతులు తప్పనిసరిగా పంటసాగు హక్కు పత్రాలు తీసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి పావలి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మండలం లోని రేగులచెలక చెన్నపునాయునిపల్లె గ్రామాల్లో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎఇఓ మాట్లాడుతూ కౌలురై తులు పంట సాగుహక్కు కార్డులకు గ్రామ రెవెన్యూ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ పథకానికి లబ్ధిదారులు ఈకెవైసి ఆటోమేటిక్‌గా అప్లేట్ చేయడం జరిగిందని అర్హత కలిగిన ప్రతిరైతుకు అన్నదాత సుఖీభవ పథకం అమలుచేయడానికి రాష్ట్రప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుం టున్నట్లు ఎఇఓ తెలిపారు. ఈసందర్భంగా మండలానికి పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు జీలుగ,జనుము,పిల్లిపెసర విత్తనాలు వచ్చినట్లు సమీప రైతుసేవా కేంద్రంలో వ్యవసాయ సిబ్బందిని సంప్రదించా లని ప్రభుత్వ వ్యవసాయ పథకాలకు రాయితీ లకు కౌలుకార్డు తప్పనిసరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది చిరంజీవి, వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

## జేబీకే పురం, చెట్టిచెర్లలో 'పొలం పిలుస్తుంది'

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని జేబీకే పురం, చెట్టిచెర్ల గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసా య అధికారి షేక్ అబ్దుల్ రఫీ వారు మాట్లాడుతూ ఖరీఫ్ 2025 సీజన్ గాను పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగ ళవారం ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. ప్రతి మంగళ, బుధవారాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో గిద్దలూరు వ్యవసాయ సహాయ సంచాల కులు డి.బాలాజీ నాయక్ 50 శాతం రాయితీపై విత్తనాలు సరఫరా చేస్తున్నారని కావున రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కేవైసీని ఆర్టిజీఎస్ ద్వారా వారి దగ్గర ఉన్న డేటా తీసుకొని కంప్లీట్ చేయడం జరిగిందని రైతులు ఈ కేవైసీ వేయవలసిన అవ సరం లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాల కులు 6, మండల వ్యవసా య అధికారి షేక్ అబ్దుల్ రఫీ, జేబీకే పురం, చిట్టి చర్ల రైతు సేవ కేంద్రం సిబ్బంది, సర్పంచులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# మోడీ ఇజ్రాయిల్ మద్దతు ఉపసంహరించుకోవాలి

## పాలస్తీనా సంఘీభావ ప్రదర్శనలో వామపక్ష నేతలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గత 20 నెలలకు పైగా పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడి సామ్రాజ్యవాద విస్తరణ కోసమేనని, విదేశీ మార్కెట్ కోసం సామ్రాజ్య వాద దేశాలుసాగిస్తున్న విధ్వంసం వల్లసుమారు 55 వేల మందికి పైగా పాలస్తీనియన్లు మరణించారన్నారని వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు నిరసనగా, పాలస్తీనాకు సంఘీ భావంగా వామపక్షాల ఆధ్వర్యంలో ప్రదర్శన చేపట్టారు. సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎంఎల్), సిపిఐఎంఎల్ (న్యూడెమోక్రసీ) తదితర పార్టీలు, పలు ప్రజాసంఘాలు కలెక్టరేట్ నుంచి చర్చి సెంటర్, మిరియాల పాలెం, పాత మార్కెట్ మీదుగా అద్దంకి బస్టాండ్ వరకు ప్రదర్శన సాగింది. అనంతరం అద్దంకి బస్టాండ్ వద్ద సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి. రమేష్, సిపిఐ నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐఎంఎల్



న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాను గెలిస్తే ఉక్రెయిన్, పాలస్తీనా యుద్ధాలను విరమింపజేస్తాననీ, యుద్ధ రహిత ప్రపంచ సాధనే తన లక్ష్యమనీ ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ట్రంప్ యుద్ధోన్మాదాన్ని సృష్టిస్తున్నట్లు ఆరోపించారు. ఇజ్రాయెల్ చర్యలపై ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకుని యుద్ధం నిలువరించాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ వెంకటరావు, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు ఎంఎస్ సాయి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు, వి.బాలకోటయ్య, బి.రఘురాం, కంకణాల రమాదేవి బంకా సుబ్బారావు, ఉబ్బా ఆదిలక్ష్మి, నగర నాయకులు తంబీ శ్రీనివాసులు, టి.మహేష్, ఎం.సుబ్బారావు, అమీర్, న్యూ డెమోక్రసి జిల్లా కార్యదర్శి చొప్పర సాగర్, పద్మ, పి.సుబ్బారావు, ఎం.నారాయణరావు, ఆర్.మోహన్, రాజశేఖర్, నాంచార్లు, వామపక్ష పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## విశ్వశాంతి స్కూల్ పూర్వ విద్యార్థినికి ఐఐటీ సీటు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పూర్వ విద్యార్థిని వాకా నేహాశ్రీ అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) ఖరగ్‌పూర్‌లో సీటు సాధించి గర్వకారణంగా నిలిచారని కరస్పండెంట్ ఎమ్ పి వెంకటరావుతెలిపారు.అయన మాట్లాడుతూ వాకా నేహాశ్రీ,వాకా సతీష్-పద్మిని ప్రియల కుమార్తె.పాఠశాలలో 2010 నుండి 2023 వరకు చదువుకున్నారన్నారు. 2017-18 లో నవోదయ సీటు వచ్చిన దానిని కాదనుకుని మా పాఠశాలలోనే 10వ తరగతి వరకు చదువు పూర్తి చేసుకుందన్నారు.పదవ తరగతి మార్కులు 593 స్టేట్ 3వ ర్యాంక్ ఇంటర్మీడియట్ మార్కులు:989 స్టేట్ 4 వ ర్యాంక్. జెయియి అడ్వాన్స్‌డ్ ర్యాంకు:4191ఐఐటీ ఖరగ్‌పూర్లో ఎంచుకున్న బ్రాంచ్: మెకానికల్ ఇంజినీరింగ్ అనితెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫణి పార్థ సారధి మాట్లాడుతూ,వాకా నేహాశ్రీ సాధించిన ఈ ఘన విజయం మా పాఠశాలకు,మా విద్యార్థులకు గర్వకారణం.ఆమె కష్టపడే తత్వం, పట్టుదల ఈ విజయాన్ని సాధించడానికి దోహదపడ్డాయి.ఆమె భవిష్యత్తుకు మా శుభాకాంక్షలు."అని తెలిపారు. వాకా నేహాశ్రీ విజయం ఇతర విద్యార్థులకు కూడా స్ఫూర్తినిస్తుందని ఆశిస్తున్నామన్నారు.

## జనన ధ్రువీకరణ పత్రాలు వెంటనే తీసుకోవాలి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: జన్మించిన నాడే జనన ధ్రువీకరణ పత్రం తీసుకోవాలని మారెళ్ళ పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్ కోరారు. మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జన్మించిన ప్రతి ఒక్కరికి కూడాను వెంటనే అదే రోజునగాని, జన్మించిన మరుసటి రోజున సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టంలో నమోదు చేసి వారికి వెంటనే జన్మ ధ్రువీకరణ పత్రాన్ని ఇస్తున్నట్లుగా వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్ తెలియజేశారు. ఈనెల 15న పిహెచ్సి మారెళ్ళలో జన్మించిన స్త్రీకి తల్లికి జన్మదిన ధ్రువీకరణ పత్రాన్ని వారి బిడ్డది ఇవ్వటం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ కూడా వారి జనాన్ని నమోదు చేసుకోవడానికి పుట్టిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వారి తల్లిదండ్రుల ఆధార్ కార్డు, స్టాఫ్ నర్స్ నిర్ధారణ కాన్పు అయినట్లుగా సర్టిఫికెట్ కనక సబ్మిట్ చేసినట్లయితే వెంటనే అదే రోజున వారికి బర్త్ సర్టిఫికెట్ జనన ధ్రువీకరణ పత్రాన్ని ఇవ్వబడుతుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ కూడాను వారి జీవితంలో అత్యంత ముఖ్యమైన టువంటి జన్మ ధ్రువీకరణ పత్రాన్ని వారి స్కూలు జాయినింగ్ ఆధార్ కార్డుల కోసం ఎంతో ఉపయోగపడుతుందని అదేవిధంగా విదేశాలకు వెళ్లేటప్పుడు కూడా ఆ బిడ్డలకు ఇది ఎంతో ఉపయోగకరమైన వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కేవీ రాజు, హెల్త్ సూపర్వైజర్స్ సిహెచ్ నాగేశ్వరరావు, ఏ.అంజమ్మ, సిహెచ్‌ఓ కిరణ్, స్టాఫ్ నర్స్ వెంకటేశ్వరమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చీరాల కుప్పడం జిల్లాకే గర్వకారణం: ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల మేజర్ న్యూస్: చీరాల చేనేత వస్త్రం కుప్పడం జిల్లాకే గర్వకారణం అని ఒక ప్రకటనలో తెలియజేశారు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. జాతీయ స్థాయి అవార్డును జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి జులై నెల 14వ తేదీన అవార్డును అందుకోనున్న సంధర్భంగా బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి కి, చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య కి శుభాకాంక్షలు తెలియజేశారు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ చీరాల కుప్పడం పట్టు చీరలకు జాతీయ అవార్డు లభించనుంది. ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి కింద కుప్పడం పట్టు చీరలకు జాతీయ అవార్డును ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. జులై నెల 14వ తేదీన న్యూ ఢిల్లీలోని ప్రగతి మైదానం భారత్ మండపంలో జాతీయ అవార్డుల ప్రదానోత్సవం జరుగునుందని ఆ ఉత్తర్వులలో పేర్కొంది. చీరాల కుప్పడం పట్టు చీరకు ప్రకటించిన జాతీయ అవార్డును బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి న్యూ ఢిల్లీలో అందుకోనున్నారు.సంప్రదాయ మగ్గాలపై నేతన్నలు నేసిన చీరాల కుప్పడం చీరలకు మార్కెట్ లో ఇప్పటికే కొంత డిమాండ్ ఉంది. కేంద్ర ప్రభుత్వం తాజాగా జాతీయ అవార్డు ప్రకటించడంతో మరింత ప్రాచుర్యం పొందనుంది. దీంతో చేనేతల కష్టం ఇక ఫలించనుంది. జాతీయ మార్కెట్ లోనూ కుప్పడం చీరలు ప్రత్యేకతను సంతరించుకోనుంది. కేంద్ర ప్రభుత్వం





ప్రకటనతో చీరాల కుప్పడంకు జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించింది. చేనేత వృత్తినే నమ్ముకుని వందలాది చేనేత కుటుంబాలు బాపట్ల జిల్లా చీరాల పేరాలలో కొన్నేళ్లుగా జీవనం సాగిస్తున్నాయి. సంప్రదాయ మగ్గాలపై చేనేత కార్మికులు కష్టపడి నేసిన కుప్పడం చీరలకు ఒకప్పుడు ఎంతో డిమాండ్ ఉండేది. యంత్రాల జోరబాటుతో కుప్పడం చీరల ఉత్పత్తి సన్నగిల్లిందని కార్మికులు ఆందోళన చెందుతున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటనతో చేనేతల ఆశలు పునర్జీవం పోసుకున్నాయి. అలనాటి స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీజీ ఇచ్చిన పిలుపు అందుకున్న చీరాల పేరాల చేనేత కార్మికులు విదేశీ వస్త్రాలను వ్యతిరేకించడంలో ప్రధానపాత్ర పోషించారు. నేత వస్త్రాల ఉత్పత్తులకు చీరాల క్షీరపురిగా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఏడాది జనవరి 9వ తేదీన కేంద్ర బృందం సభ్యులు ఇష్ దీప్, డాక్టర్ దివ్యడింగ్రా క్షేత్రస్థాయి పరిశీలనపై బాపట్ల చీరాలలో పర్యటించారు. కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కుప్పడం చీరల ప్రదర్శనను కేంద్ర బృందం సభ్యులు, జిల్లా కలెక్టర్ కలిసి పరిశీలించారు.ఆ సమయంలోనే చీరాలలో చేనేత వస్త్రాలైన కుప్పడం చీరల ఉత్పత్తులు, అమ్మకాలు, చేనేత కార్మికుల జీవన స్థితిగతులపై కేంద్ర బృందానికి కలెక్టర్ నివేదిక అందజేశారు. పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం చీరాల కుప్పడం చీరలకు ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి (ఒడిఒపి)కింద గుర్తింపునిస్తూ జాతీయస్థాయి అవార్డును ప్రకటించిందని అన్నారు.

# పిఎంఎఫ్‌ఎంఈతో వ్యాపారవేత్తలుగా ఎదగాలి: కలెక్టర్







సూర్య ప్రతినిధి బాపట్ల: ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి జీవనోపాధి పథకాన్ని అందిపుచ్చుకుని వ్యాపార వేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. మంగళవారం, వేటపాలెం మండలంలో ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి జీవనోపాధి లబ్ధిదారుల యొక్క యూనిట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా తొలుత ప్రసాద్ నగర్ లోని శ్రీ సాయి తేజ వేరుశెనగ శుద్ధి యూనిట్ ను ఆయన పరిశీలించారు. ఆ యూనిట్ వలన లాభనష్టాలు, వ్యాపార సరళి, ముడి సరుకు కొనుగోలు వివరాలను యూనిట్ యజమానిని అడిగి తెలుసుకున్నారు. తదుపరి కొత్తపేట బాల ఆగ్రో అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సాయి తేజ వేరుశనగ ప్రాసెసింగ్ యూనిట్ స్థాపనకు పి ఎం ఎఫ్ ఎం ఈ పథకము ద్వారా 10 లక్షలు రుణం పొందారని తెలిపారు. ఇందులో 35 శాతం సబ్సిడీ కింద వస్తుందన్నారు. ఈ యూనిట్ స్థాపన వలన అక్కడ స్థానికంగా 10 మందికి ఉపాధి కల్పన జరిగిందని తెలిపారు. ఆ యూనిట్ యజమానికి వ్యాపారం వలన మంచి లాభాలు వస్తున్నాయని, సంతృప్తికరంగా ఉందని, యూనిట్ విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. బాల ఆగ్రో అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లో అమ్మ చిల్లి పౌడర్ అనే బ్రాండ్ తో కారం పొడి ఉత్పత్తి జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతానికి ఈ యూనిట్లో విద్యుత్ సమస్యల వలన ఉత్పత్తి జరగటం లేదని, ఈ సమస్యలను త్వరలో పరిష్కరించి యూనిట్ పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ యూనిట్ యాజమాన్యానికి భరోసా ఇచ్చారు. పిఎంఎఫ్‌ఎంఈ పథకం ద్వారా రుణం పొందిన వారికి 35 శాతం సబ్సిడీ వస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పథకము ద్వారా స్థానికంగా వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేస్తూ, వాటిని శుద్ధిచేసి ఉపయోగకరమైన ఉత్పత్తులుగా తయారు చేసి వ్యాపారం చేసే ఒక ప్రక్రియ అని తెలిపారు. ఈ వ్యాపారం ద్వారా రైతులకు, వ్యాపారులకు లాభం చేకూరుతుందని, ఉపాధి కలుగుతుందని, ఇది ఒక మంచి కార్యక్రమం అని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు ఈ పథకమును మరింత విస్తృతంగా చేయాలనే ఉద్దేశంతో, ఒక అవగాహన కోసం యూనిట్ల పరిశీలన చేయడమైనదని తెలిపారు. క్షేత్రస్థాయిలో యూనిట్ల పరిశీలన చేసి వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, రాబోవు సమీక్షలో ఆ సమస్యలపై చర్చించి ఈ ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి జీవనోపాధి పథకమును మరింత వేగంగా ముందుకు తీసుకువెళ్తామని అన్నారు. పిఎంఎఫ్‌ఎంఈ పథకము ద్వారా ఆహార శుద్ధి వ్యాపారానికి ఆధునిక సాంకేతికత జోడించి, వ్యాపారాన్ని కొత్త పుంతలు తొక్కించాలని, వ్యాపారంలో అన్ని విధాల తోడ్పడి సంఘటిత రంగాలలో పెద్ద వ్యాపారస్తులుగా తయారు చేయాలనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆహార శుద్ధి వ్యాపార రంగంపై ఆసక్తి ఉన్న వారు పిఎంఎఫ్‌ఎంఈఏపి.ఓ ఆర్ జి అనే వెబ్ సైట్ గాని లేదా సంబంధిత జిల్లా రిసోర్స్ పర్సన్ ఎం.శ్రావణి ఫోన్ నెంబర్ 9381155919 ద్వారా సంప్రదించి మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఖలీం, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, చీరాల జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశే ఖర్, చీరాల తహసిల్దార్ గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు సుందరీకరణకు సహకరించాలి: లలిత్‌సాగర్

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలో విద్యుత్ సుందరీకరణకు సహకరించాలని అదే విధంగా నియోజకవర్గ పరిధిలో లో వోల్టేజ్ సమస్య లేకుండా పరిష్కరించాలని ఏపీ సీపీడీసీఎల్ చైర్మన్ పుల్లారెడ్డిని టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ కోరారు. దర్శి నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ టిడిపి యువనేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్ బుధవారం ఏపీసి పిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పొగాకు పుల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా మున్సిపా లిటీగా అప్గ్రేడ్ అయిన దర్శి పట్టణంలో లోకల్ టీజీ సమస్య



లేకుండా పాత విద్యుత్ పోల్స్‌లను తొలగించి కొత్త విద్యుత్ పోల్స్‌లను పునరుద్ధరించాలని విద్యుత్ సమస్యలకు ఎలాంటి ఇబ్బందులు లేకుం డా చూడాలని పుల్లారెడ్డిని డాక్టర్ సాగర్ కోరారు. అదేవిధంగా దర్శి పట్టణంలో విద్యుత్ సుందరీకరణకు సహకరించాలని విన్నవించారు. విద్యుత్ శాఖ డీఈ కార్యాలయం వెంటనే నిర్మించాలని అందుకు సంబంధించిన నిధులు మంజూరు చేయాలని లలిత్ సాగర్ విద్యుత్తు సిఎండి చైర్మన్‌ని అడిగినట్లు తెలిపారు. అదేవిధంగా కురిచేడు కల్లూరులో త్వరలో ప్రారంభమవుతున్న విద్యుత్ సబ్ స్టేషన్ పనులు త్వరితగతిన పూర్తి అయ్యేందుకు సహకరించాలని కోరారు. వీటన్నింటిపై పుల్లారెడ్డి సానుకూలంగా స్పందించినట్లు విద్యుత్ సమస్యల తక్షణ పరిష్కారానికి లోవోల్టేజ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు డాక్టర్ లలిత్ సాగర్ ఈ సందర్భంగా తెలిపారు.

## ఎస్సైను సత్కరించిన తెలుగు యువత బత్తుల

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఇటీవల నూతనంగా భాద్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం ఎస్ఐ వెంకటేశ్వర నాయక్‌ను రేగులచెలక గ్రామ సర్పంచ్, మండల తెలుగుయువత అధ్యక్షుడు బత్తుల కృష్ణకుమారి రమణయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యస్ఐను సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని గ్రామాల్లో వివాదాలకు తావులేకుండా చూడాలని శాంతిభద్రతల సమస్యలను తన



దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని యస్ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో యస్ఐ వెంకటేశ్వర నాయక్‌ను కలిసినవారిలో బత్తుల రమణయ్య (వెంకీ), మాజీ ఎంపిటిసి తులాబందుల ఈశ్వరయ్య, పలువురు గ్రామస్థులు ఉన్నారు.

# దేవాదాయ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చూడాలి



**వివరాలను వెబ్ ల్యాండ్‌లో అప్‌డేట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : దేవాదాయ శాఖకు చెందిన ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు వాటి వివరాలను వెబ్ ల్యాండ్‌లో అప్డేట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. ఒంగోలు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధ్యక్షతన ఎండోమెంట్ ఆస్తుల పరిరక్షణకు సంబంధించి జిల్లా స్థాయి ఇంటర్ డిపార్ట్మెంటల్ కమిటీ సమావేశమై దేవాదాయ శాఖకు సంబంధించిన ఆస్తుల పరిరక్షణకు, డేటాను రెవెన్యూ వెబ్ ల్యాండ్‌లో అప్ డేట్ చేయుటకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ దేవాదాయశాఖ అధికారులు అజెండా లో పొందుపరచిన వివిధ దేవాలయాల ఆస్తులను సంబంధిత తహసీల్దార్లు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలన చేసి తహసీల్దార్ పరిధిలో అవకాశం ఉంటే మ్యుటేషన్ లేదా పేరు మార్పు చేసి వెబ్ ల్యాండ్‌లో నమోదు చేయాలని, తహసీల్దార్ పరిధిలో లేకపోతే సమగ్ర సమాచారంతో ప్రతిపాదనలను పై అధికారులకు పంపాలని జిల్లా కలెక్టర్, తహసీల్దార్లను ఆదేశించారు. దేవాదాయ శాఖకు చెందిన ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్, రెవెన్యూ, దేవాదాయ శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు, కనిగిరి ఆర్డిఓలు లక్ష్మీ ప్రసన్న, కేశవర్ధన్‌రెడ్డి, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ పానకాలరావు, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు కార్మికులకు వర్తింప చేయాలని కమిషనర్‌కు వినతి





చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణాల పరిశుభ్రత, ప్రజారోగ్యం, పర్యావరణాన్ని పరిరక్షిస్తున్న మునిసిపల్ ఇంజనీరింగ్,పారుశుద్ధ్యం, కోవిడ్,ఎన్.ఎం.ఆర్ కార్మికులకు, షరతులు లేకుండా తల్లికి వందనం తో సహా ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ వర్తింప చేయాలని సిఐటియు జిల్లా నాయకులు పూసపాటి వెంకట్రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం ఉదయం తల్లికి వందనం పథకాన్ని మున్సిపల్ కార్మికులకు వర్తింపజేయాలని కోరుతూ ధర్నా చేసి అనంతరం మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ గారికి చీమకుర్తి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) నాయకత్వాన అర్జీ ఇచ్చారు, కరోనా, వరదలు, తుఫానులు వంటి ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ప్రజలకు సేవలు చేస్తున్న కార్మికులకు ప్రభుత్వ పథకాలు అమలు కాకుండా షరతులు పెట్టటం అన్యాయం అన్నారు,గత ఎనిమిది నెలలుగా పారిశుద్ధ్య కార్మికులకు చెల్లించిన విధంగా జీవో ఎంఎస్ నంబర్ 36 ప్రకారం ఇంజనీరింగ్ కార్మికులకు 21,000 మరియు 24, 500 చెల్లించి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని పలు పర్యాయాలు యూనియన్ రాష్ట్ర ప్రభుత్వానికి విన్నపాలు చేసినా వారి జీతాల సమస్యలను పరిష్కారం చేయడం లేదన్నారు. కావున ప్రభుత్వ వెంటనే స్పందించి మున్సిపల్ కార్మికులు నిర్వహిస్తున్న విశిష్ట సేవలను పరిగణలోకి తీసుకొని షరతులు లేకుండా కార్మికులందరికీ తల్లికి వందనంతో పాటు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, ఇంజనీరింగ్ కార్మికుల జీతాల సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ( సిఐటియు) చీమకుర్తి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పి.ఏడు కొండలు, పి పద్మ పట్టణ నాయకులు టి నరసయ్య, వి శ్రీను, యు.విక్టర్ పాల్, కోటేశ్వరరావు,కోటేశ్వరి, సుబ్బయ్య, మోహన్,చెన్నమ్మ పాల్గొన్నారు.



## జిల్లా విశ్వబ్రాహ్మణ ఆత్మీయ సేవా సంఘం మహిళా మండల అధ్యక్షురాలుగా శ్యామల

పొదిలి, మేజర్‌న్యూస్:జిల్లా విశ్వబ్రాహ్మణ ఆత్మీయ సేవా సంఘం మహిళా మండల అధ్యక్షురాలుగా వినుకొండ శ్యామలను నియమించారు. ఆ మేరకు ఆమె మంగళ వారం నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో మహిళా మండల అధ్యక్షురాలు పదవి అప్పగించారని తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు. సంఘం అభివృద్ధికి సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

## ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



ఒంగోలు,మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీ కార్యవర్గ సమావేశం ఒంగోలు నగరంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవన్‌లో జరిగింది. నూతన జిల్లా అధ్యక్షులు పిఎస్ బాబు ఆదర్యంలో జిల్లా కమిటీ ని ఏర్పాటు చేశారు. కమిటిలలో గౌరవ అధ్యక్షులుగా చేలికిచర్ల ప్రకాష్, జనరల్ సెక్రెటరీగా నొస్సం నాగేంద్ర చారి, కోశాధి కారిగా పావులూరి బ్రాహ్మణ చారి, అధికార ప్రతినిధిగా నూతక్కి వెంకటేశ్వ రరావు ఆర్గనైజింగ్ సెక్రటరీగా కీనల శ్రీనివాస చారి మరి కొంతమంది సంఘీయులుని ఏడు నియో జకవర్గాల నుంచి జాయింట్ సెక్రటరీలుగా ఉపాధ్యక్షులుగా కార్యవర్గ సభ్యులుగా, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలుగా వినుకొండ శ్యామలని జిల్లా యువజన విభాగంలో జిల్లా అధ్యక్షులు పత్తిపాటి కార్తీక్‌ని సెక్రెటరీగా నూతక్కి సాయిరాంని ప్రకటించటం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి తెలంగాణ అసిస్టెంట్ కమిషనర్ కిరణ్ కుమార్‌ను సత్కరించుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులు పిఎస్ బాబు మాట్లాడుతూ గవర్నమెంట్ స్కూల్లో 400పైన మార్కులు వచ్చిన టెన్త్ క్లాస్ స్టూడెంట్సకి ఇంగ్లీషు తెలుగు డిక్షనరీ వెయ్యి రూపాయలు నగదు అందజేయడానికి చోడా నాగేశ్వరరావు, యు.లావణ్య, నాగభూషణా చారి ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం చాలా గర్వకారణంగా ఉందని ఈనాటి విద్యార్థులే రేపటి భవిష్యత్తు కాలానికి మాణిక్యాలని ప్రస్తావించారు. దీనికి సహకరించిన దాతలు సంఘయులు అందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## 20న డ్వాక్రా మహిళలతో రాష్ట్రస్థాయి యోగా

**నగరంలో స్థల పరిశీలన చేసిన కలెక్టర్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 20వ తేదీన స్వయం సహాయక సంఘాల సభ్యులతో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. ఈనెల 20వ తేదీన స్వయం సహాయక సంఘాల సభ్యులతో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమం ఏర్పాట్లలో భాగంగా స్థలపరిశీలన నిమిత్తం మంగళవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలక్రిష్ణతో కలసి ఒంగోలు నగరంలోని మినీ స్టేడియం, పివిఆర్ స్కూల్ గ్రౌండ్, ఎబిఎమ్ స్కూల్ గ్రౌండ్‌ను పరిశీలించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. కలెక్టర్ వెంట ఆర్‌డిఓ లక్ష్మీ ప్రసన్న, మెప్మా, డిఆర్డిఎ పిడిలు శ్రీహరి, నారాయణ, డిఎస్‌డిఓ రాజరాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర' కిట్లు పంపిణీ



రాచర్ల, మేజర్‌న్యూస్: విద్యార్థులకు 'నోట్ బుక్స్', 'సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర' కిట్లు పంపిణి గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. నాణ్యమైన విద్య, మౌళిక వసతుల కల్పన దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ మంగళవారం రాచర్ల మండలం, రాచర్ల గ్రామ పంచాయతీ, గౌతవరం ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు 'సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్రకిట్లను' గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్‌ను ఎమ్మెల్యే సోదరుడు పంపిణి చేశారు.ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టిందని, ఇంగ్లీష్ మీడియం విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్, సొసైటీ బ్యాంకు చైర్మన్లు గోపిరెడ్డి జీవన్‌రెడ్డి, దుత్తా బాలఈశ్వరయ్య, ఎంపీడీఓ వెంకట రామిరెడ్డి, ఎంయల్ఓ వెంకటేశ్వర్లు, పసుపులేటి వెంకటేశ్వర్లు, డి.కాశయ్య, స్థానికనాయకులు దప్పిలి కాశిరెడ్డి, గుమ్ముళ్ల కిరణ్, సనా ఉల్లా ఖాన్, ఎస్.ఆరోగ్యం, మనోహర్, చిట్టెం సుబ్బయ్య, డి.కాశయ్య, రహంతుల్లా, గంగరాజు, రామకోటయ్య, షేక్ యాసిన్ బాషా, శివ పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా మహాసభ గోడపత్రిక ఆవిష్కరణ

కనిగిరి, మేజర్‌న్యూస్: ఈ నెల 21, 22, 23వ తేదీల్లో దర్శిలో జరిగే సిపిఐ జిల్లా పార్టీ మహాసభలను జయప్రదం చేయాలని మంగళవారం దర్శి చెంచయ్య భవన్లో సిపిఐ నాయకులు గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు వై.రవీంద్రబాబు, కనిగిరి నియోజక వర్గ కార్యదర్శి సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ వెనుక పడ్డ ప్రకాశం జిల్లాను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి బాటలో నడపాలని, కనిగిరి ప్రాంతంలో నిమ్జ్ ఏర్పాటు చేసి నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజక సహాయక కార్యదర్శి పందిటి మోహన్, మండల సహాయక కార్యదర్శి షేక్ గులాం హుస్సేన్, రైతు సంఘం జిల్లా నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, ఎఐటియుసి నాయకులు షేక్.ఖాసిం పీరా, ఎఐవైఎఫ్ నాయకులు మీరావలి, ఎఐఎస్ఎఫ్ నాయకులు పవన్, ఇబ్రోజ్, సురేష్, రామయ్య, బండి తిరుపాలు పాల్గొన్నారు.



# వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్రంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి ప్రభుత్వం వికసిత్ భారత్ లక్ష్యంగా దేశాభివృద్ధి ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుచేస్తున్నట్లు కనిగిరి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య అన్నారు. మంగళవారం మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్లవెంకటసత్యం ఆధ్వర్యంలో బిజెపి కేంద్రప్రభుత్వ పథకాలు 11వసంతాల పరిపాలనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ వికసిత్ భారత్ కోసం కేంద్రప్రభుత్వం గత 11సంవత్సరాల పరిపాలనలో దేశాభివృద్ధికి కృషిచేస్తూ ప్రజాసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు అదేవిధంగా దేశాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధిచేసి ప్రపంచంలో భారతదేశానికి ఎన్డీఏ ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చినట్లు



అంతేకాకుండా ప్రధాని నరేంద్రమోదీ పరిపాలన అనుభవంతో ప్రపంచదేశాలు సలహాలు సూచనలు పాటిస్తున్నట్లు దేశంలో కేంద్రప్రభుత్వం అన్ని రాష్ట్రాలతో సమన్వయంగా ఉంటూ రాష్ట్రప్రభుత్వ సంక్షేమ పథకాలను కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలతో అమలుచేసి ప్రజాసంక్షేమ ప్రభుత్వంగా వికసిత్ భారత్ 2047 లక్ష్యానికి కృషిచేస్తున్నట్లు బిజెపి నాయకులు అన్నారు. ఈ సమావేశంలో కొండిశెట్టి వెంకటరమణయ్య, ఇండ్లవెంకటసత్యం, రెబ్బా చౌదయ్య, పలువురు మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## యార్డు డైరెక్టర్ జమీలాను సత్కరించిన టిడిపి శ్రేణులు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారంచేసిన షేక్ జమీల దంపతులను, భట్టిప్రోలు గ్రామ టిడిపి అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వరావు అధ్యర్యంలో మంగళవారం సత్కరించారు. ఈ సందర్భంగా వారిని పెసర్లంక స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెదలంక పార్టీ సీనియర్ నాయకులు, యూనిట్ ఇన్చార్జి వేములపల్లి శివకుమార్, బూత్ ఇంచార్జ్ సురేంద్ర, భట్టిప్రోలు గ్రామ పార్టీ మహిళా అధ్యక్షురాలు నల్ల మల్లి పద్మజ దంపతులు,తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

## విద్యార్థులకు వంద భోజన ప్లేట్లు వితరణ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్‌లో 5 స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ షేక్ శంషాద్ బేగం స్కూల్ పిల్లలకు భోజనం 100 ప్లేట్లు వితరణ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ మీరా మొహిద్దీన్, తాళ్లూరు మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ అన్వర్ బాషా, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్ జలాలుద్దీన్, హైస్కూల్ హెడ్మాస్టర్ కన్నయ్య, స్కూలు ఉపాధ్యాయులు ఉపాధ్యాయినులు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీమా పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భీమా పథకాలు ప్రతి వ్యక్తికి అందాలని అందరూ భీమా పథకాల ద్వారా లబ్ది పొందాలి అని ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు బొద్దికూరపాడు శాఖ మేనేజరు బాపట్ల నారాయణ కోరారు. బొద్దికూరపాడు గ్రామంలో బిసి కాలనీకి చెందిన దాండ్లపాటి గురవమ్మ ఇటీవల కాలంలో మరణించారు. మంగళవారం ఆమె భర్త దాండ్లపాటి వెంకటేశ్వర్లుకి ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన కింద రెండు లక్షల భీమా చెక్కును మేనేజరు అందజేశారు. కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న భీమా పథకాలలో ఖాతాదారులందరూ నమోదు చేసుకోవాలని, ఆకాల మరణం చెందినా, ప్రమాదం సంభవించినా భీమా వర్తిస్తుందని మేనేజర్ వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది విశ్రాంత ఉపాధ్యాయులు ఎస్.అంజి రెడ్డి పాల్గొన్నారు.

## నల్లగుంట, కొర్రప్రోలులో 'పొలం పిలుస్తుంది'



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని నల్లగుంట్ల, కొర్రప్రోలు గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు ప్రతి మంగళవారం, బుధవారం రెండు గ్రామాలలో పర్యటన చేసి రైతులు సాగు చేసిన పంటలను సందర్శించి పంటలపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించారు. రైతులకు భూసారా పరీక్ష ఫలితాల కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఆర్వో జయ ప్రకాశరావు, పీహెచ్‌వి మల్లు నాయక్, పట్టు పరిశ్రమ టివి నాగరాజు నాయక్, ఏపీసిఎన్ఎఫ్ సిబ్బంది ఆనందరావు, రైతులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులు కశ్సెట్టి జగన్‌బాబుకు సన్మానం



తర్లపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని లక్ష్మక్కపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు కశ్సెట్టి జగన్ బాబు లక్ష్మక్కపల్లి నుండి జగన్నాథపురం బదిలీ అయిన సందర్భంగా లక్ష్మక్కపల్లి గ్రామ ప్రజలు జగన్ బాబు చేసిన సేవలు కొనియాడుతూ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యా కమిటీ చైర్మన్ పోలిచెర్ల వినోద్ కుమార్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ పెరిక సుందర్ కుమార్ తల్లిదండ్రులు చాగలమర్రి ప్రకాష్, చాగలమర్రి పేతురు, ఇండ్ల మరియదాసు, కిషోర్, సుగుణ, దాసు, శ్రీలీల భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, కృష్ణా రెడ్డి, నవీన్, జైపాల్, కాలూరి శ్రీను, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని జగన్ బాబును ఘనంగా సన్మానించారు. గ్రామ పెద్ద రాజారావు మాట్లాడుతూ నా 40 సంవత్సరాల సర్వీసులో ఇలాంటి అంకితభావం గల ఉపాధ్యాయుడు రావడం మా ఊరు ప్రజలు చేసుకున్న అదృష్టమని కొనియాడారు. అలాగే ఉపాధ్యాయుడు అబ్దుల్ షకూర్ సార్ మాట్లాడుతూ జగన్ సారు ఏ స్కూల్‌కి వెళ్ళిన పూర్తిస్థాయిలో పాఠశాలను అభివృద్ధి చేస్తారు. అంతేకాకుండా సామాజిక బాధ్యతగా ప్రజాసేవలో కూడా నిరంతరం నిమగ్నమై ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూతన ఉపాధ్యాయుడు శ్రీహరి, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సుంకరి వెంకటసుబ్బయ్యకు డాక్టరేట్ ప్రదానం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లాలో పప్పుధాన్యాల సాగు ఆర్థిక విశ్లేషణపై పరిశోధనలు చేసినందుకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వారు సుంకరి వెంకటసుబ్బయ్యకు డాక్టరేట్ ప్రదానం చేశారు. గతంలో జాతీయస్థాయిలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ ఫెలోషిప్ కూడా ఈయన పొందడం జరిగింది. ఈ పరిశోధనకు గైడ్‌గా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ కే.ఓబులేసు ఆధ్వర్యంలో పరిశోధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టరేట్ను ఆ విభాగాధిపతి ప్రొఫెసర్ కే.మధు బాబు, డీన్ ప్రొఫెసర్ ఎం.త్రిమూర్తిరావు చేతుల మీదుగా పిహెచ్‌డి పట్టాను సోమవారం అందుకున్నారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఏనుగుల రవికుమార్, సుంకరి వెంకటసుబ్బయ్యను తమ సొంత గ్రామమైన గంటవానిపల్లి ప్రజలు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు అభినందించారు.

## విత్తన ఎంపికలో జాగ్రత్తలు పాటించాలి



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: రైతులు ఖరీఫ్ సాగుకు సమయుక్తమవుతున్న వేళలో విత్తన ఎంపికలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని బాపట్ల రైతు శిక్షణ కేంద్రం విస్తరణాధికారి సయ్యద్ హక్తర్ హుస్సేన్ తెలియజేశారు. మంగళవారం మండలంలోని చదలవాడ,కారకర్లమూడి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆదికృత డీలర్ల నుండి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడటం ద్వారా పంటల్లో అధిక దిగుబడి పొందవచ్చు అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బొల్లి ముంత కోటేశ్వర్‌రావు, ధనుంజయ,రైతులు,వీఈవోలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాస దినోత్సవం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం మంచి పౌష్టికాహారంతో పాటు విలువలతో కూడిన విద్య కూడా అందించడం జరుగుతుందని చావలి గ్రామం ఉపసర్పంచ్ సోమరౌతు పద్దయ్య తెలియజేశారు. మంగళవారం చావలి అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాస దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ అమృతవాణి, అంగన్వాడి కార్యకర్తలు గ్రామ పెద్దలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తిని పెంచాలి



టంగుటూరు మేజర్‌న్యూస్: పశు పోషకులు గేదెలలో పాల ఉత్పత్తిని పెంచాలని పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కసుకుర్తి సుధీర్ బాబు పేర్కొన్నారు. మండలంలోని టంగుటూరు, ఆలకూరపాడు గ్రామాలలో మంగళవారం నుండి ప్రారంభమైన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం గేదెలకు ఏ ఏ రోగాలు రావచ్చు, వాటిది సంబంధించిన నివారణ గురించి రైతులకు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ భూసార పరీక్ష పత్రాల ఫలితాల గురించి రైతులకు తెలిపారు. పచ్చ రొట్టి విత్తనాల అవశ్యకతను గురించి తెలిపారు. అనంతరం రైతులకు భూసార పరీక్ష ఫలితాల పత్రాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, గ్రామ సహాయకులు ప్రభాకర్, ప్రావీణ్య, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వెంకటరావు, టంగుటూరు, ఆలకూరపాడు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పశు వైద్యసిబ్బందికి సత్కారం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పశుసంవర్ధకశాఖ సిఎస్ పురం ప్రాంతీయశాఖ పరిధిలోని పాముూరు, సీఎస్ పురం మండలాల నుండి బదిలీపై వెళ్తున్న పశువైద్య సిబ్బందికి పశుసంవర్ధక సహాయక సంచాలకులు డాక్టర్ రమేష్ అధ్వర్యంలో ఘనసన్మానం చేశారు.మంగళవారం పామూరు అనిల్ గార్డెన్ ఫంక్షన్ హాలునందు జరిగిన కార్యక్రమంలో ముందుగా పశువైద్య సిబ్బంది సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం పామూరు మండలంలో పశువైద్యాధికారిగా పనిచేస్తూ నెల్లూరుజిల్లా కరేడు వెళ్తున్న డాక్టర్ ఇ.సాయిశ్రీ, వెలిగండ్ల మండల పశు వైద్యాధి కారిగా పనిచేస్తూ పామూరు మండలానికి బదిలీపై వచ్చిన డాక్టర్ ఆర్.హనుమాన్ సాహెబ్, సి.ఎస్.పురం మండలం నల్లమడుగుల పశువైద్య కేంద్రంలో విధులు నిర్వహిస్తూ కనిగిరి మండలం బల్లిపల్లి గ్రామానికి బదిలీ అయిన జెవిఓ శ్రీనివాసులును సన్మానించారు. కార్యక్రమంలో ఏడిఏ డాక్టర్ ఆర్.రమేష్, మండల పశువైద్యాధికారి డాక్టర్ షేక్ మునీర్, పశువైద్యసిబ్బంది, రైతుసేవా కేంద్రాల పశువైద్య సహాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

## కెరియర్ గైడెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా






ఒంగోలు, మేజర్‌న్యూస్: విద్యార్థి దశలో ఉన్నప్పుడే భవిష్యత్తులో తమకు లభించే ఉద్యోగ, వృత్తిపరమైన అవకాశాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. ఈ దిశగా 'ఉజ్వల భవిష్యత్తు' పేరుతో విద్యార్థులకు అవగాహన కల్పించేలా 'రూట్ టు రైజ్ త్రైవ్ ఫౌండేషన్' జిల్లా బాలల వనరుల కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక డిఆర్‌ఆర్ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కెరియర్ గైడెన్స్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న మార్పులను నిరంతరం గమనిస్తూ ఉండాలని విద్యార్థులకు సూచించారు. పాఠాలతో పాటు పాఠ్యాంశేతర విషయాల్లోనూ విద్యార్థులు రాణించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఇలాంటి విషయాలపై అవగాహన కల్పించేందుకు ఈ కెరియర్ గైడెన్స్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశామన్నారు. ఇంజనీరింగ్, వైద్య, ఆర్థిక, న్యాయ, భారత నావికాదళం, పోలీసు, రైల్వే విభాగాల స్టాల్స్‌తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల స్పందన విభాగం వారు వివిధ పరికరాలతో ఏర్పాటు చేసిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వ్యక్తిగత శుభ్రత, మంచి ఆహారపు అలవాట్లపైనా ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ పి.డి సువర్ణ, జిల్లా ఉప విద్యాధికారి చంద్రమౌళేశ్వర్, డిసిపిఓ దినేష్ కుమార్, బంగారు బాల్యం జిల్లా నోడల్ ఆఫీసర్ గిరిధర్ శర్మ, రూట్ టు రైజ్ త్రైవ్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు రషీద, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సంతనూతలపాడు పరిశీలకునిగా తేలప్రోలు రమేష్



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని కుందుర్రు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు సంతమాగులూరు మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ తేలప్రోలు రమేష్ బాబును సంతనూతలపాడు నియోజకవర్గ పరిశీలకునిగా పార్టీ అధిష్టానం నియమించింది గడచిన 20 సంవత్సరాలుగా పార్టీలో క్రియాశీలంగా పనిచేస్తూ ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో కూడా పార్టీకి విధేయులుగా ఉంటూ పార్టీకి మండలంలో వెన్నుముకగా నిలిచిన రమేష్ బాబును తెలుగుదేశం పార్టీ ఆయన సమర్థతను గుర్తించి సంతనూతలపాడు పరిశీలకునిగా నియమించింది. ఈ సందర్భంగా తేలప్రోలు రమేష్ మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకంతో ఇచ్చిన పదవిని సమర్థంగా నిర్వహిస్తానని ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండల టిడిపి సీనియర్ నాయకులు చేవూరి వాసురెడ్డి పుట్ట వారి పాలెం సర్పంచ్ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు సన్నిబోయిన గురువు యాదవ్ పార్టీ నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## 'తల్లికి వందనం' అమలు అభినందనీయం



పొదిలి, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనం ద్వారా పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థి తల్లుల ఖాతాల్లో 15000 జమ చేయడం అభినందనీయమని టిడిపి జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి అన్నారు. అందుకు కృతజ్ఞతగా మంగళవారం మండలంలోని మల్లవరం గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి లబ్ధిదారులతో కలిసి ఆయన పాలాభిషేకం చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మారెళ్ళ పద్మ, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బధిర విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించిన డాక్టర్ మద్దాళి

### మరో ఐదు పాఠశాలలకు పుస్తకాలు పంపిణీ



చీమకుర్తి, మేజరన్యూస్: పెద్ద మనసున్న 'డాక్టర్ మద్దాళి మాధవరావు' తన కొడుకు మద్దాళి పవన్ కుమార్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఆనవాయితీగా విద్యాభివృద్ధి కోసం స్థానిక ఎస్ కే ఆర్ బదిరుల పాఠశాలలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కళాసేవ నేషనల్ ఆర్ట్స్అకాడమీ, శ్రీ అభయ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మద్దాలి మాధవరావు చేతుల మీదుగా విద్యార్థిని, విద్యార్థులకు 300ఉచితంగా నోటు పుస్తకాలు, పెన్నులు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎస్కే ఆర్ బదులు పాఠశాల కరస్పాండెంట్ ఎస్.అంజిరెడ్డి అధ్యక్షత వహించారు. డాక్టర్ మద్దాళి మాధవరావు మాట్లాడుతూ పూజారిగా కొనసాగుతూనే విద్యాభివృద్ధి తోడ్పాటుకు తన వంతు సహాయ సహకారాలుగా తన సంపాదనలో కొంతమేర సేవా కార్యక్రమాలు చేపడుతున్నానని, అందులో భాగంగానే తన కొడుకు మద్దాళి పవన్ కుమార్ జ్ఞాపకార్థం బదిరులకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. పట్టణంలో ఐదు పాఠశాలలకు ఉచితంగా నోట్ పుస్తకాలు పెన్నులు అందజేస్తున్నట్లు డాక్టర్ మద్దాళి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.ఆర్. బదిరుల పాఠశాల కరస్పాండెంట్ ఎస్.అంజిరెడ్డి, ఉపాధ్యాయురాలు ఏ. పద్మావతి, షేక్ బాను, గీతాంజలి, పావని కుమారి, సుశీల, బాలగంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## నడిరోడ్డుపై బర్త్‌డే సెలబ్రేషన్స్ జరిపితే చర్యలు: డిఎస్పీ

కనిగిరి, మేజర్‌న్యూస్: ఇటీవల కనిగిరి పట్టణంలో అర్ధరాత్రి నడిరోడ్డుపై బర్త్ డే సెలబ్రేషన్స్ జరుపుకుని సామాన్య ప్రజలకి రాత్రి పూట ఇబ్బంది కలిగించిన మైనర్లకు, వారికి సహకరించిన స్నేహితులకు కనిగిరి డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్ మంగళవారం కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. సామాన్య ప్రజలకి ఇబ్బందులు కలిగించే ఇలాంటి బర్త్ డే పార్టీలు, వేడుకలు తమ ఇంటిలో జరుపుకోవాలే తప్ప రోడ్డు పై లేదా వీధులలో జరుపుకుంటే కఠినమైన చర్యలు తీసుకుంటామని డి.ఎస్.పి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ ఖాజావలి, ఎస్సైలు శ్రీరామ్, మాధవరావు, బాల కోటయ్య, కృష్ణ పావని తదితరులు ఉన్నారు.



## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

### విద్యుత్ శాఖ డిఈఈ రామ్‌మోహనరావు

చీమకుర్తి, మేజర్‌న్యూస్:18వ తేదీ బుధవారము విద్యుత్ లైన్ మరమత్తులు దృష్ట్యా చీమకుర్తి పట్టణము లో శిద్దావారి వీది, మెయిన్ రోడ్, తూర్పు బజార్, నయాగరా సెంటర్, చినరాస్తా రోడ్, వీవర్స్ కాలనీ, పల్లపోతు వారి వీది, పిడతల పూడి రోడ్, గాంధీ నగర్, నెహ్రూ నగర్, రాంరాజీవ్ నగర్ మరియు సూర్యనగర్ నకు చెంది యున్న గృహ మరియు గృహేతర వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఉదయము 8.00 నుండి మధ్యాహ్నం. 2.00 గంటల వరకు అంతరాయం కలుగుచున్నది కావున వినియోగదారులు సహకరించాలని చీమకుర్తి,విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై వైసిపి పుస్తకావిష్కరణ



కనిగిరి, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం సంవత్సర పాలన వైఫల్యాలపై కనిగిరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు పుస్తకావిష్కరణ చేశారు. ఈసందర్భంగా నియోజకవర్గ వైసిపి నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజలకు మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజల్ని వెన్నుపోటు పొడిచారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో హత్యలు అత్యాచారాలు పెరిగాయని అన్నారు. చంద్రబాబు నాయుడు పరిపాలన మోసపూరితమైన పరిపాలనని నాయకులు యద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వైసీపి మహిళా అధ్యక్షురాలు పులి ప్రశాంతి, మున్సిపాలిటీ అధ్యక్షులు సిరుపా గోవర్ధన్ రెడ్డి, చప్పిడి సుబ్బయ్య, కల్లూరి రామిరెడ్డి, సూరసాని మోహన్ రెడ్డి, భువనగిరి వెంకటయ్య, గజ్జల వెంకటరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, షేక్ జిలాని బాషా, షేక్ చాంద్‌బాషా బుజ్జి, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, కటికల వెంకటరత్నం, ఎర్రబల్లి దేవరాజు, బత్తుల మాలి, పొల్ల సుబ్రమణ్యం, ముల్లంగి శ్రీహరి రెడ్డి, పోలక సిద్ధారెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, మూలే రాజశేఖర్ రెడ్డి, దాసరి మాల్యాద్రి, బత్తుల దేవరాజు, మన్నేపల్లి పెద్దన్న మద్దిశెట్టి భారతి, పలుకూరి భాస్కర్, దమ్ము వెంకటయ్య, శ్రీరామ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్‌ను కలసిన మాజీ ఎమ్మెల్యే కదిరి



కనిగిరి, మేజర్‌న్యూస్: వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని తాడేపల్లిలోని వైయస్సార్సీపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం కనిగిరి మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంట్ వైసీపి పరిశీలకులు కదిరి బాబురావు మర్యాదపూర్వకంగా కలిశారు. విశాఖ పార్లమెంట్‌లో వైసీపి పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈకార్యక్రమంలో ఉత్తర అమెరికా రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రతినిధి పండుగాయల రత్నాకర్, స్కిల్ డెవలప్మెంట్ మాజీ చైర్మన్ చల్లా మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## పొదిలిలో మలేరియాపై అవగాహన ర్యాలీ




పొదిలి, మేజర్‌న్యూస్: మలేరియా నివారణబిమా సోత్సవం లో భాగంగా మంగళవారం పట్టణంలో డాక్టర్ శరత్ చంద్ర ఆధ్వర్యంలో మలేరియా నివారణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శరత్ చంద్ర మాట్లాడుతూ ముఖ్యంగా వర్షాకాలంలో వేగంగా వ్యాప్తి చెందే మలేరియా నివారించేందుకు ప్రతి ఒక్కరు మేల్కొని ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. రాత్రి సమయాల్లో దోమల బారి నుండి తప్పించుకునేందుకు దోమతెరలు విధిగా వాడాలని సూచించారు వేపాకు పొగ ద్వారా ఇంట్లోనే దోమలు రాకుండా నివారించవచ్చునని తెలిపారు. నిలువ నీరు నిలవకుండా జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ యు ఓ కృష్ణయ్య, హెచ్ ఏ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఎల్ హెచ్ పి ఎస్, పారామెడికల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## మాజీ శివాలయం చైర్మన్ కంకణాల రమేష్ మృతి



పొదిలి, మేజర్ న్యూస్: మాజీ శివాలయం చైర్మన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంకణాల రమేష్ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన గత కొంతకాలంగా గుండెపోటుతో బాధపడుతూ మద్రాసులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స చేసిన అనంతరం ఆయన శరీరం వైద్యానికి సహకరించక మంగళవారం తెల్లవారు జామున కన్నుమూశారు. ఆయనకు భార్య , ఇద్దరు కుమారులు ఉన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## ఉండవల్లి శ్రీదేవిని కలిసిన గెజిటెడ్ అధికారుల సంఘం నేతలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవిని మంగళవారం తాడేపల్లి కార్యాలయంలో గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు ఆధ్వర్యంలో సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో కొద్దిమంది గెజిటెడ్ అధికారులు సమస్యలు వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఉండవల్లి శ్రీదేవి మాట్లాడుతూ సమాజంలో అందరం బాగుండాలి అందులో మనముండాలి అని ఆమె చెప్పడం సమాజంపై ఆమెకున్న భావన అటువంటిదని, ప్రజల కోసం, ప్రజాసేవకే అంకితం చేసుకున్న ఆమె నైజం అభినందనీయమని గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ అధికారులు యం.సునీల్, భాస్కరరావు, జె.శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలు ఆర్థికంగా ఎదగాలి

### జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మెప్మా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలను స్వయం సహాయక సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంభన సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మెప్మా అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం ఒంగోలు కలెక్టరేట్‌లో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, మెప్మా అధికారులతో సమావేశమై జిల్లాలో పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ ద్వారా అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాల అమలును సమీక్షించి దిశానిర్దేశం నిర్దేశం చేశారు. జిల్లాలో 9545 స్వయం సహాయక సంఘాలు, 326 మురికివాడ సంఘాలు, 8 పట్టణ సంఘాలు, 326 మంది రిసోర్స్ పర్సన్స్ స్లమ్ ఫెడరేషన్ పట్టణ సమాఖ్య కింద విధులు నిర్వహిస్తున్నారని, మహిళాకాసం యాప్లో స్వయం సహాయక సంఘాల గురించి సమగ్ర సమాచారాన్ని అప్డేట్ చేస్తున్నట్లు మెప్మా పిడి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ పేదరిక నిర్మూలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన రెగ్యులర్ లైవ్లి హుడ్ యూనిట్స్ ఆక్షన్ ప్లాన్ 2025-26లో నిర్దేశించిన లక్ష్యాల సాధనలో వంద శాతం లక్ష్యాన్ని సాధించేలా మెప్మా అధికారులు కృషి చేయాలన్నారు. హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్, ఫుడ్, సర్వీస్, ట్రేడింగ్, ఇతర సెక్టార్స్‌లో స్వయం సహాయక సంఘాలకు అవసరమైన మార్కెటింగ్ నైపుణ్యాలలో శిక్షణ, చేయూతనిచ్చి మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించి మరింత పటిష్టంగా వ్యాపారం చేసుకునేలా ప్రోత్సహించాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో మెప్మా పిడి శ్రీహరి, సిఓలు, ఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

# థల్ సైనిక్ క్యాంప్‌నకు ఎంపికైన క్విస్ ఎన్‌సిసి క్యాడెట్లు





### షూటింగ్‌లో సత్తాచాటిన క్యాడెట్లు, టెంట్ పించింగ్‌లోనూ ఫస్ట్ ప్లేస్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు క్విస్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు సత్తాచాటారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన థల్ సైనిక్ క్యాంప్‌కి ఇద్దరు క్యాడెట్లు ఎంపికయ్యారు. క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి ఏడాది చదువుతున్న కె.విజయ్, అభిషేక్ థల్ సైనిక్‌కి ఎంపిక య్యారు. చీరాలలో జరిగిన క్యాంప్‌లో ప్రతిభ కనబరిచిన వీరు జులై 12న అనంతపురంలో జరగబోయే స్టేట్ క్యాంప్‌లో పాల్గొననున్నారు. దీంతో పాటుగా ఈ నెల 8 నుంచి 17 వరకు నిర్వహించిన యాన్యువల్ ట్రెనింగ్ క్యాంప్ - 4లో కూడా క్విస్ ఎన్ సీసీ క్యాడెట్లు తమ సత్తాచాటారు. ఫైరింగ్‌లో బాలికల విభాగంలో జి.వైష్ణవి మొదటి స్థానం, జాస్ఫిన్ ద్వితీయ స్థానం సాధించారు. అబ్బాయిల విభాగంలో ఆర్ సురేంద్ర మొదటి స్థానం, లక్ష్మీ నారాయణ రెండో స్థానంలో నిలిచాడు. టెంట్ పిచ్చింగ్‌లో సీనియర్ డివిజన్‌కి చెందిన క్యాడెట్లు మొదటి బహుమతి సాధించారు. సీనియర్ వింగ్‌కి చెందిన బాలిక జట్టు మొదటి స్థానంలో నిలిచారు. డ్రిల్‌లో పునీత్ శ్యామ్ ఉత్తమ ప్రతిభ కనబరచి రెండో స్థానంలో నిలిచాడు. దాంతో పాటుగా ఫగ్ ఆఫ్ వార్‌లో బాలికల విభాగం, బాలుర విభాగంలో మొదటి బహుమతులు సాధించారు క్విస్ ఎన్ సీసీ క్యాడెట్లు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్యాడెట్లకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి ఎన్‌సీసీ క్యాడెట్లను అభినందించారు. క్విస్ కళాశాలలో ఉత్తమ విద్యతో పాటు, ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్ లాంటి వాటిల్లో కూడా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఉంటుందని, అవి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. క్విస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, మొదటి సంవత్సరం హెచ్ఓడీ డాక్టర్ జి.శ్రీనివాసరావు, సీఎస్ఈహెచ్ వోడీ డాక్టర్ బుజ్జిబాబు, ఈసీఈ హెచ్ వోడీ డాక్టర్ సీహెచ్ హిమబిందు, ఎన్‌సీసీహెడ్ వై.వి. రమణయ్య, స్టూడెంట్ డీన్ డాక్టర్ వాసుబాబు, ఎన్‌సీసీ ఏఎన్‌వో నలియ్ తదితరులు విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## కూటమి పాలనలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు

### - షేక్ రసూల్ మహమ్మద్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సంక్షేమ పథకాలు అమలు చేయడంలో టిడిపి పెట్టింది పేరు అని రసూల్ మహమ్మద్ తెలిపారు. ఆనాడు అన్న ఎన్టీఆర్ కిలో రెండు రూపాయలు బియ్యంతో సంక్షేమ పథకం తో చరిత్ర సృష్టిస్తే ఈసారి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత తల్లికి వందనం అనే సంక్షేమ పథకాన్ని అమలు చేసి నారా చంద్రబాబు నాయుడు గారు చరిత్ర సృష్టించారు సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అనే సంక్షేమ పథకాన్ని అమలు చేసి చూపించారు. ఆనాడు జగన్ ప్రభుత్వం నాలుగేళ్లలో వేసినా అమ్మ ఒడి ఈరోజు కూటమి ప్రభుత్వం ఒకే సంవత్సరంలో తల్లికి వందనం వేసి చూపించారు ఈరోజు తల్లుల కళ్లల్లో ఆనందాన్ని కూటమి ప్రభుత్వం చూడగలిగింది పిల్లల్ని చదివిస్తే ఈ రాష్ట్రానికి అతిపెద్ద సంపద వారేనని నమ్మి ఆచరణలో పెట్టి చూపిస్తున్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని చూసి జగన్ మోహన్ రెడ్డి తప్పుడు ప్రచారాలు చేయడం జగన్ దిగజారుడు రాజకీయానికి నిదర్శనమని ఇప్పటికైనా వైసీపీ నాయకులు ఇలాంటి తప్పుడు ఆరోపణలు మానుకోవాలని రసూల్ మహమ్మద్ హితువు పలికారు.

## విధేయతకు పట్టం కట్టిన టిడిపి అధిష్ఠానం

### పార్టీకి వెన్నుదన్నుగా తేలప్రోలు కుటుంబం

### సోదరుడుకు అండగా ఎన్ఆర్ఐ తేలప్రోలు సుబ్బారావు



సంతమాగులూరు మేజర్ న్యూస్: మండలంలోని కుందుర్రు గ్రామానికి చెందిన తేలప్రోలు రమేష్ బాబు ను అధిష్ఠానం సంతనూతలపాడు పరిశీలకునిగా నియమించింది రమేష్ బాబు సోదరుడు ఎన్నారై తేలప్రోలు సుబ్బారావు సహకారంతో రాజకీయంగా ఎదుగుతూ వచ్చారు వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాల పాలన కాలంలో మండలంలో పార్టీకి అండగా ప్రతి కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించారు కరోనా కష్టకాలంలో మండలంలోని గ్రామాలలో సోదరుడు తేలప్రోలు సుబ్బారావు సహకారంతో ప్రతి ఇంటికి 10 కేజీల బియ్యం నూనె కందిపప్పు కూరగాయలు నిత్యవసరాలు పంపిణీ చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు చదువుకునే పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు వ్యక్తిగత ప్రతిష్టతో పార్టీకి అండగా నిలిచి పార్టీని విజయ తీరాలకు చేర్చడంలో తేలప్రోలు కుటుంబం విజయం సాధించింది ఈ సందర్భంగా ఎన్నారై తేలప్రోలు సుబ్బారావు సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

## యువత సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసింది: బిఆర్ గౌస్


ఒంగోలు, మేజర్‌న్యూస్: యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం, కొత్త జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తాం, పెద్ద ఎత్తున స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తాం అని కల్లబొల్లి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం యువత సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని కాంగ్రెస్ పార్టీ ఒంగోలు అసెంబ్లీ సమన్వయకర్త బి.ఆర్ గౌస్ ఆరోపించారు. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినప్పటికీ యువతకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, నిరుద్యోగ భృతి అమలు చేయకపోగా గత ఆరు నెలల నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు కార్పొరేషన్లలో రుణాల పేరుతో ఆర్భాటం చేసి దరఖాస్తు ప్రక్రియ మొదలు పెట్టింది తప్పితే ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. అంతేకాకుండా కార్పొరేషన్ రుణాలను నామమాత్రంగా ప్రతి మండలానికి, కార్పొరేషన్కు 25 యూనిట్లు చొప్పున మాత్రమే కేటాయించామని అధికారులు చెబుతున్నారని, రాష్ట్రంలో యువత పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లేక ఆందోళన చెందుతుంటే, ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల ద్వారా అందిస్తున్నటువంటి పథకాలు అరకొరగా మంజూరు చేయటం సమంజసం కాదన్నారు. నిరుద్యోగ యువతను దృష్టిలో పెట్టుకొని ఆయా కార్పొరేషన్ల పరిధిలో కనీసం గ్రామానికి 25 యూనిట్లు చొప్పున మండలానికి 200 యూనిట్లు చొప్పున స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు చేసి, బ్యాంకులకు సంబంధం లేకుండా రుణాలు పంపిణీ చేయాలని గౌస్ కోరారు.

## విశ్వ బ్రాహ్మణ సంఘం కోశాధికారిగా రాచర్ల శేఖర్



పొదిలి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం కోశాధికారిగా రాచర్ల శేఖర్,మహిళా కమిటీ అధ్యక్షులుగా సామంతపూడి విజయలక్ష్మి లను నియమిస్తూ ప్రకాశం జిల్లావిశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసచారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర మాట్లాడుతూ మా మీద నమ్మకంతో ఈబాధ్యతలు అప్పజెప్పినందుకు. అభివృద్ధికి మా వంతు కృషి చేస్తామని అని అన్నారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు. జిల్లా కమిటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కదిలి శేఖర్ టింబర్ డిపో వద్ద పదవులు పొందిన రాజశేఖర్, విజయలక్ష్మి లను పొదిలి విశ్వ బ్రాహ్మణ సంఘ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుత్తికొండ కళ్యాణ్, ఉప్పులూరు బాబు, నిమ్మల సూర్యం, సామంతపూడి బాలసుబ్రమణ్యం మరియు సంఘ నాయకులు పాల్గొన్నారు.

# పన్ను వసూళ్లకు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలి: కలెక్టర్




సూర్యా ప్రతినిధి బాపట్ల: వాణిజ్య పన్నులు ఎగవేతదారుల నుంచి పన్ను వసూలుకు అధికారులు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. వాణిజ్య పన్నులు, అనుబంధశాఖల అధికారులతో జిల్లాస్థాయి సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. చట్టబద్ధంగా వాణిజ్య పన్ను వసూలుపై యంత్రాంగం దృష్టి పెట్టాలని కలెక్టర్ చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.95.14 కోట్లు వాణిజ్య పన్ను వసూలు జరిగిందన్నారు. ప్రస్తుతం గణనీయంగా పన్ను వసూలు తగ్గడంపై ఆరా తీశారు. బాపట్ల జిల్లాలో అత్యధికంగా కాటన్ మిల్లులు, గ్రానైట్ పరిశ్రమ, ఆయిల్ మిల్లులు, ఆక్వా రంగానికి సంబంధించిన పరిశ్రమలపైనే వాణిజ్య పన్నులు అత్యధికంగా వసూలు అవుతున్నాయన్నారు. రూ.50 లక్షలు టర్నోవర్ దాటిన వారంతా కచ్చితంగా జిఎస్టి చెల్లించాలన్నారు. వీటిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కరెంట్ అకౌంట్లకు సంబంధించిన బ్యాంకు ఖాతాల వివరాలను వాణిజ్య శాఖకు అందించాలన్నారు. తద్వారా వాణిజ్య పన్నులు వసూలుకు మార్గం సుగమమవుతుందన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులు, విద్యా సంస్థలు, గ్రామపంచాయతీలు, జిల్లా పరిషత్ జిఎస్టి చెల్లిస్తేనే పునరుద్ధరణ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం కొనుగోలు చేసే ప్రతి అంశంలోను ఏపీ జీఎస్టీని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ద్వారా వివిధ నిర్మాణ రంగాల్లో అభివృద్ధి పనులు చేపట్టే గుత్తేదారులు బిల్లులు చేసినప్పుడే పన్ను చెల్లించేలా అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. గ్రానైట్ పరిశ్రమ నుంచి పన్నుల రూపంలో ప్రభుత్వానికి నష్టం జరుగుతోందని కలెక్టర్ చెప్పారు. గ్రానైట్ క్వారీలు, పరిశ్రమలు, రవాణాలో బోగస్ రిజిస్ట్రేషన్ల ద్వారా పన్నులు వసూలు కావడం లేదని తాజా సర్వేలో వెలుగులోకి వచ్చిందన్నారు. పన్నుల ఎగవేతను అరికట్టడానికి ప్రత్యేకంగా కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. అధికారుల సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా అక్రమాలను పూర్తి స్థాయిలో అరికడతామని తెలిపారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా జరిగే భూముల క్రయవిక్రయాలపై స్పష్టమైన వివరాలను నిక్కచ్చిగా వాణిజ్య శాఖకు అనుసంధానించాలన్నారు. తీర ప్రాంతాల్లోని రిసార్ట్స్ నిర్వహణ, ఆర్థిక లావాదేవీలపై పర్యాటకశాఖ, వాణిజ్య పనుల శాఖ సమన్వయంతో పనిచేయాలన్నారు. జీఎస్టీ చెల్లించకుండా గుత్తేదారులు పనిచేస్తున్నట్లు నిర్ధరణ అయితే వారిని బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆదేశించారు. పన్ను వసూళ్లపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో వాణిజ్య పన్నుల శాఖ సంయుక్త కమిషనర్ బి గీతామాధురి, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా వాణిజ్య పనుల శాఖ అధికారిని ఆర్ శ్రీదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అద్దేపల్లిలో 'పొలం పిలుస్తోంది'




భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వ్యవసాయాన్ని లాభసాటి గా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్న దని భట్టిప్రోలు మండల వ్యవసాయ అధికారి బి. బ్రహ్మనదంఅన్నారు. భట్టిప్రోలు మండలం అ ద్దేపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ పచ్చిరొట్ట పైరులు పొలం లో వేయడం. వలన భూసారం పెరుగుతుందని, భూమిలో నత్రజని లభ్యతని పెంచుతుందన్నారు.అలాగే పచ్చిరొట్ట పైరు వేయడం వలన రసాయన ఎరువులు వాడకం తగ్గుతుందని భూమిలో లభ్యమయ్యే పోషకాలను పంటకు సులువుగా అందేలా చేస్తాదని తెలియజేశారు.కవులు రైతులు తప్పని సరిగా కవులు కార్డులు తీసుకొ వలసినదిగా తేలియజేశారు.ఈ కార్యక్రమంలోవ్యవసాయ విస్తరణ అధికారులు కారంకి లక్ష్మి ప్రసన్న,టి అఖిల,వి ఏ ఏ.యస్ రజని,అద్దేపల్లి గ్రామ రైతులు యడ్ల జయశీలరావు, సువ్వా బాబూరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పెట్లూరు, మూగచింతలలో ...




కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలోని పెట్లూరు, మూగచింతల గ్రామాల్లో మంగళవారం మండల వ్యవసాయ అధికారి యం.మాల్యాద్రి అద్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం నందు మండలంలో మొత్తం 5875 మంది రైతులు అరుహులుగా ఉన్నారన్నారు వీరిలో 180 మంది రైతులకు వివిధ కారణాలతో ఈకెవైసి అప్ డేట్ కాలేదన్నారు. వీరు సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో వారి యెక్క పేర్లు చెక్ చేసుకోని ఈకెవైసి కాని రైతులు వెంటనే పూర్తి చేసుకోవాలి తెలియజేశారు. గ్రామ వ్యవసాయ సహాయకులు ఈ నెల 18వ తేదీ బుధవారం లోపు పెండింగ్‌లో ఉన్నటువంటి రైతులకు ఈకెవైసి పూర్తి చేయించాలని వ్యవసాయ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పద్మ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శివరాంపురం, మల్కాపురంలో...




తాళ్లూరు, మేజర్‌న్యూస్: మారుతున్న వాతావరణ పరిస్థితులను బట్టి, సాగు విధానాలను, పంటల సాగును, ఎంపిక, పంటల సరళిని మార్చుకోవాలిసిన అవసరం. ఉందని, దానికి రైతులను చైతన్యవంతం చేయుట కొరకు ఏర్పాటు చేసిన పోలం పిలుస్తోంది కార్యక్రమన్ని రైతులు సద్వినియోగం చేసకోవాలని మండల వ్యవసాయధికారి బి.ప్రసాద్ రావు తెలిపారు. శివరాంపురం, మల్కాపురంలలో ఏర్పాటు చేసిన పాలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏఓ మాట్లాడుతు వాతావరణ మార్పులను బట్టి స్వల్పకాలిక రకాలను ఎంపిక చేసుకోవాలని, 3 నెలల వ్యవధిలో పంటచేతికి వచ్చే వంగడాలను విత్తు కోవాలని సూచించారు. కార్యక్రమంలో వి.ఎ.ఎ ఇ.రాజశేఖర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



## జేబీకే పురం, చెట్టిచెర్లలో 'పొలం పిలుస్తుంది'

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని జేబీకే పురం, చెట్టిచెర్ల గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసా య అధికారి షేక్ అబ్దుల్ రఫీ వారు మాట్లాడుతూ ఖరీఫ్ 2025 సీజన్ గాను పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగ ళవారం ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. ప్రతి మంగళ, బుధవారాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో గిద్దలూరు వ్యవసాయ సహాయ సంచాల కులు డి.బాలాజీ నాయక్ 50 శాతం రాయితీపై విత్తనాలు సరఫరా చేస్తున్నారని కావున రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కేవైసీని ఆర్టిజిఎస్ ద్వారా వారి దగ్గర ఉన్న డేటా తీసుకొని కంప్లీట్ చేయడం జరిగిందని రైతులు ఈ కేవైసీ వేయవలసిన అవ సరం లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాల కులు 6, మండల వ్యవసా య అధికారి షేక్ అబ్దుల్ రఫీ, జేబీకే పురం, చిట్టి చర్ల రైతు సేవ కేంద్రం సిబ్బంది, సర్పంచులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## 20లోపు ఈకేవైసీ చేసుకోవాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వాన్నించే సంక్షేమ పథకాలు పొందాలంటే తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి తిరుమల్ రావు కోరారు. పులిపాడు, పెద్ద ఉల్లగల్లు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం పొందాలంటే తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు. పచ్చి రొట్టె విత్తనాలను 50 శాతం రాయితీపై అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సహాయకులు తేజస్విని, గ్రామ వ్యవసాయ సంచాలకులు క్రాంతి కుమార్ ఆంజనేయులు పాల్గొన్నారు.

## కౌలు రైతులు పంట సాగుహక్కు పత్రాలు తీసుకోవాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పంట భూములను కౌలుకు తీసుకున్న రైతులు తప్పనిసరిగా పంటసాగు హక్కు పత్రాలు తీసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి పావలి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మండలం లోని రేగులచెలక చెన్నపునాయునిపల్లె గ్రామాల్లో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎఇఓ మాట్లాడుతూ కౌలురైతులు పంట సాగుహక్కు కార్డులకు గ్రామ రెవెన్యూ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ పథకానికి లబ్ధిదారులు ఈకెవైసి ఆటోమేటిక్‌గా అప్లేట్ చేయడం జరిగిందని అర్హత కలిగిన ప్రతిరైతుకు అన్నదాత సుఖీభవ పథకం అమలుచేయడానికి రాష్ట్రప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుం టున్నట్లు ఎఇఓ తెలిపారు. ఈసందర్భంగా మండలానికి పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు జీలుగ,జనుము,పిల్లిపెసర విత్తనాలు వచ్చినట్లు సమీప రైతుసేవా కేంద్రంలో వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని ప్రభుత్వ వ్యవసాయ పథకాలకు రాయితీలకు కౌలుకార్డు తప్పనిసరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది చిరంజీవి, వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

## పంగులూరివారిపాలెంలో 'పొలం పిలుస్తుంది'




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన జరుగుమల్లి పంచాయతీ పరిధిలో ఉన్న పంగులూరి వారి పాలెం గ్రామంలో మంగళవారం మండల వ్యవసాయ శాఖ అధికారి కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల, రైతు శిక్షణ కేంద్రం ఒంగోలు వ్యవ సాయ శాఖ అధికారి శైలజ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ 50 శాతం సబ్సిడీలో పశువుల దానను రైతుల వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలియపరిచారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం రైతుల దగ్గరికి వ్యవసాయ పథకాలు తీసుకుని వెళ్లడం వాటిని ఏ విధంగా ఉపయోగపడతాయో రైతులకు అవగాహన కల్పించడం ఈ పొలం పిలుస్తుంది ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం నుంచి వస్తున్న సబ్సిడీ రాయితీలు రైతులకు ఏ విధంగా వాడిన వినియోగించుకోవాలో ఈ పొలం పిలుస్తుంది కార్యక్రమంలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ శ్రీరేఖ రైతులు పాల్గొన్నారు.

## కొల్లూరుపాడు, రాజుపాలెం గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'




ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు పంచాయితీ పరిధిలోని కొల్లూరు పాడు,రాజుపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి డి.విజయ్ కుమార్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు 50శాతం రాయితీపై జీలుగలు, జనములు పంపిణీ చేయటం జరుగుతందని, ఖరీఫ్ సీజన్లో పచ్చిరొట్ట పైర్లుగా సాగు చేసుకునేందుకు రైతులకు ఉపయోగపడతాయని, పచ్చిరొట్ట పైర్లను విత్తు కొనుటకు ప్రస్తుత వాతావరణం అనుకూలంగా ఉందని, వర్షాలకు దుక్కులు దున్నుకొని పచ్చిరొట్ట ఎరువు పంట లను సాగు చేయాలని సూచించారు. విత్తనాల కొరకు రైతులు తమ ఆధార్ కార్డు, పొలం పాస్ పుస్తకం, సెల్ నెంబరు తీసుకొని మీ గ్రామాల్లో గల రైతు సేవకేంద్రాల్లో పర్మిట్లు రాయించుకోవాలని చెప్పారు.

## కలుజువ్వలపాడు, ఓబాయిపల్లి, గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'




తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కలుజువ్వలపాడు రైతు సేవా కేంద్రం పరిధిలో గల కలుజువ్వలపాడు, ఓబాయిపల్లి, గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి పి.జ్యోత్స్న దేవిక పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.జ్యోత్స్న దేవిక అన్నదాత సుఖీభవ పథకం గురించి రైతులకు వివరించారు రైతు సేవ కేంద్రం పరిధిలో 10:48రికార్డులు రైతుల పేర్లు వచ్చి ఉన్నాయి. రైతులందరూ తమ పేర్లు చూసుకొని తప్పనిసరిగా ఈ కేవైసీపూర్తి చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కేవైసీ పూర్తి చేసుకున్న రైతులందరికీ ప్రభుత్వం వారు అందజేసే పెట్టుబడి సహాయం కింద అన్నదాత సుఖీభవ డబ్బులు వారి ఆధార్ లింక్డ్ బ్యాంక్ ఖాతా నందుజమవుతాయని తెలియజేశారు. అదేవిధంగా కౌలుకు సాగు చేసే ప్రతి ఒక్క రైతు కూడా వీఆర్వోని సంప్రదించి కౌలు రైతు గుర్తింపు కార్డులు పొందాలని తెలియజేశారు. కౌలు రైతులందరికీ కూడా అన్నదాత సుఖీభవలో ప్రభుత్వం వారు అవకాశం కల్పిస్తారనికౌలు రైతులం దరూ కౌలు కార్డు కొరకు అప్లై చేసుకోవాలని తెలియజేశారు. ఈ పొలం పిలుస్తుందిలో కలుజువ్వలపాడు రైతుసేవ కేంద్రం సిబ్బంది బురయ్య, మల్లికార్జున, కలుజువ్వలపాడు, ఓబాయపల్లి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సంఘీభావ ప్రదర్శన





చీమకుర్తి, మేజర్‌న్యూస్: పాలిస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులు ఖండిస్తూ ఇజ్రాయిల్ యుద్ధ ఉన్మాదం నశించాలని, పాలిస్తీనా ప్రజలకు సంఘీభావం తెలుపుతూ వామపక్ష పార్టీలో దేశవ్యాప్తంగా పిలుపులో భాగంగా చీమకుర్తి సిపిఎం ఆధ్వర్యంలో పంగులూరి కృష్ణయ్య భవన్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు సంఘీభావ ప్రదర్శన జరిగింది. అనంతరం బస్టాండ్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు పూసపాటి వెంకటరావు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ ఇజ్రాయెల్ యుద్ధోన్మాదము నశించాలని, ప్రపంచం శాంతి కావాలన్నారు. ఇజ్రాయేలు దేశం యుద్ధకాంక్షతో సిరియా మీద, పాలస్తీనామీద, ఈరోజు ఇరాన్ మీద కూడా యుద్ధం ప్రకటించి చేస్తుందని దీని వెనకాల అమెరికా సామ్రాజ్యవాదం తన ఆయుధాలు అమ్ముకొనటానికి ప్రోత్సహిస్తుందని విమర్శించారు. శాంతికాము కులందరూ యుద్ధాన్ని వ్యతిరేకించాలని, పాలిస్తీనా ప్రజలకు సంఘీభావం తెలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బెజవాడ శీను పొత్తూరి సురేష్, బొద్దు ఓబులేసు, నల్లూర్ కిష్టయ్య, సిహెచ్ కొండయ్య, అక్కయ్య, వెంకటేశ్వర్లు కొండయ్య తదితరులు పాల్గొన్నారు

## నల్లబర్లీ పొగాకు కొనుగోలు చేయాలి

### రైతుసంఘం డిమాండ్

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : రైతుల వద్ద ఉన్న నల్లబర్లీ పొగాకును పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని రైతుసంఘం జిల్లాఅధ్యక్షులు జె. జయంతిబాబు డిమాండ్ చేశారు. గతసంవత్సరం పొగాకు ధరలు ఆశాజనంగా ఉండడంతో రైతాంగం పొగాకు పంటను సాగుచేసారు ఎకరానికి 1.50 లక్షలు పెట్టుబడి పెట్టారన్నారు ప్రయివేట్ కంపెనీలు ఎంతపొగాకు పండించిన కొనుగోలు చేస్తామని రైతులను ప్రోత్సహించారని తీరాపంట చేతికి వచ్చిన తరువాత కొనుగోలు చేయకుండా చేతులెత్తి వేసారని విమర్శించారు దాంతో రైతాంగం ప్రదానంగా కౌలు రైతులు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి మార్క్ ఫెడ్‌ను రంగంలోకి దించి రైతులవద్ద ఉన్న నల్లబర్లీ పొగాకును పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు అదేవిదంగా వర్జీనియా పొగాకు లోగ్రేడ్ ను కొనుగోలు చేయడానికి కేంద్రప్రభుత్వం నుండి నిదులు రాబట్టుకొని తగుచర్యలు చేపట్టాలన్నారు లేనిచో పొగాకు రైతులు తీవ్రనష్టాల్లో కూరుకు పోతారని ఖరీఫ్ సీజన్ ప్రారంభ మవుతుందని తిరిగి వ్యవసాయం చేయలేని పరిస్థితులు నెలకొంటాయని ఆవేదన వ్యక్తం చేశారు.




## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి షేక్ జైనులాబ్దిన్ అన్నారు. ఖరీఫ్ 2025 సీజన్‌కు సంబంధించింది పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం వంగపాడు, గురవాజీపేట గ్రామాల్లో ప్రారంభించారు. ముందుగా ఆ గ్రామాల్లోని పంటల సరళిని గమనించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి షేక్.జైనులాబ్దీన్ మాట్లాడుతూ భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వాడాలని తెలిపారు. రైతులు సాగుచేసిన ప్రతి ఎకరాను ఈ పంటలో నమోదు చేసుకోవాలని రైతులను కోరారు. వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా రైతులకు కావాల్సిన పనిముట్లను అందిస్తామని చెప్పారు. మండల ఉద్యాన శాఖ అధికారి విష్ణుప్రియ మాట్లాడుతూ డ్రిప్పు, స్ప్రింక్లర్స్ 90శాతం రాయితీతో ఇస్తున్నామని ఎస్సీ, ఎస్టీలకు జీఎస్టీ చెల్లిస్తే సరిపోతుంది అని తెలిపారు. అలానే నీటి కుంటలకు, కూరగాయలు, పండ్ల తోటల పెంపకంకు సబ్సిడీ ఇస్తామని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు అసిఫా, మనీషా, రైతులు పాల్గొన్నారు.

## అల్లూరులో 'పొలం పిలుస్తుంది'




కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని అల్లూరు టీవై కాలనీలో వ్యవసాయశాఖ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. మంగళవారం మండల వ్యవసాయ అధికారి జే.కిషోర్‌బాబు మాట్లాడుతూ రైతు సోదరులు అందరూ ఖరీఫ్ సీజన్‌కి ముందుగా ప్రతి ఒక్కరూ వేసవి దుక్కులు చేసుకొని, పంట వేయడానికి ముందుగా విత్తన శుద్ధి చేయాలని అలాగే వేసిన ప్రతీ పంటను క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని సూచించారు. అలాగే ఏపీసీఎన్ఎఫ్ స్టాఫ్ నరసింహులు మాట్లాడుతూ సేంద్రియ విధానంలో ప్రీ మూన్ డ్రై సోయింగ్ ద్వారా పచ్చి రొట్ట పంటలను వేసుకోవాలని,వేసుకున్న పంటను 45రోజుల తర్వాత మేతగా ఉపయోగించ వచ్చని ,దీనిని వారు 10 కేజీల కిట్ 650 రూపాయలకి అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సిహెచ్ అజయ్ కుమార్, నాగలక్ష్మి, స్టాఫ్ సురేష్, రైతులు పాల్గొన్నారు.

## వెలిగండ్లలో 'పొలం పిలుస్తుంది'




వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కంకణపాడు, వెలిగండ్ల గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని కనిగిరి వ్యవసాయ సంచాలకులు ఈ.రమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించిన ఈ కేవైసీ రైతులు చేపించుకోవాలని వారు అన్నారు. ప్రతి ఒక్క రైతు తమ పొలాల్లో భూసార పరీక్షలు నిర్వహించి దానికి అనుగుణంగా పంటలు వేయాలనిఆయన తెలిపారు. పచ్చి రొట్ట ఎరువులను వాడటంతో వచ్చే ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు. కౌలు రైతులందరూ పంట సాగు పత్రాలను తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు హజారుద్దీన్, నరేంద్ర, పద్మ, వెలిగండ్ల, కంకణపాడు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## జులై 17న కారంచేడు నరమేధ స్మారక సభ




ఒంగోలు, మేజర్‌న్యూస్ : జులై 17న కారంచేడు దళిత నరమేధ మారక సభను నిర్వహిస్తున్నట్టు దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు తెలిపారు. స్థానిక దళితఆకుల పరిరక్షణ సమితి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల కార్యక్రమంలో నీలం నాగేంద్రం మాట్లాడుతూ భారతదేశ దళితుల ఆత్మగౌరవ ప్రతిఘటన పోరా టంగా కారంచేడు దళిత నరమేధం చరిత్ర సృష్టించింది అన్నారు. కారంచేడు దళితుల రక్తం మడుగు నుండి దళిత ఉద్యమం ఆవిర్భవించిందన్నారు. భారతదేశంలో కారంచేడుకు ముందు తమిళనాడు బీహార్ రాష్ట్రాల్లో దళితుల ఊచ కోతలు దళిత పేటలు దహనాలు జరిగిన అవి కేవలం సంఘటనలుగానే మిగిలి పోయాయన్నారు. కారంచేడు దళిత ఉద్యమ నిర్మాణ కర్తలైన కత్తి పద్మారావు, బొజ్జతారకం, గద్దర్ మరియు కారంచేడు ఉద్యమ కమిటీ కన్వీనర్ నిజాయితీకి మారు రూపమైన పోరాట యోధుడు తేల జడ్సన్ తదితర కుటుంబాలని ఆహ్వానిస్తున్నామన్నారు. అలాగే కారంచేడు ఉద్యమంలో జాతి కోసం శ్రమించి మరణించిన వారి మాలను కూడా సన్మానిస్తామన్నారు. వచ్చేనెల 17 ఒంగోలు లో జరగనున్న నాలుగు దశాబ్దాల కారంచేడు నరమేధ ఉద్యమం మారక సభను జయప్రదం చేయాలని దళిత ఆకుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు దళిత బహుజనులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య కార్యదర్శి కాకుమాను రవి అంబేద్కర్ వేదిక కన్వీనర్ కసిగుర్తి రాజు, ఆనంద్ వీసీకే పార్టీ ఆదినారాయణ, అంబేద్కర్ వ్యవసాయ సంఘం జన్యాల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## పాములపాడు, ఈగలపాడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది

పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని పాములపాడు, ఈగల పాడు గ్రామాలలో మంగళవారం మండల విద్యాశాఖ అధికారి దేవి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ కి సంబంధించి రైతులు ఎవరు కూడా ఈ కేవైసీ కోసం సచివాలయం మరియు రైతు సేవా కేంద్రానికి వెళ్ళనవసరం లేదని గ్రామ వార్డు సచివాలయ శాఖ నుండి అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ కొరకు రైతుల యొక్క డేటాని డైరెక్ట్ గా ఈ కేవైసీ చేసిన డేటా ని అప్డేట్ చేశారన్నారు. కావున రైతులు ఎవరు కూడా సచి వాలయము, రైతు సేవ కేంద్రానికి వెళ్ళవ వసరం లేదు అని, ప్రభుత్వం నేరుగా మీ యొక్క ఆధార్ అనుసంధాన బ్యాంకు ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ నగదు ను జమ చేస్తారని తెలియజేశారు.అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ కొరకు కొత్తగా నమోదు చేసుకోడానికి త్వరలో అవకాశం ఇస్తారని ఇచ్చినప్పుడు రైతు సేవా కేంద్రానికి వెళ్లి నమోదు చేయించు కోవాల్సి ఉంటుందని చెప్పారు. మండల ఉద్యానవన శాఖ అధికారి బి.ధనలక్ష్మి మాట్లాడుతూ ఉద్యానవన శాఖలో ఉన్నటువంటి పథకాల గురించి తెలియజేశారు. కొత్తగా కూరగాయలు సాగు చేసుకుంటే వాళ్ళకి ఒక హెక్టార్ కి 24000 సబ్సిడీ వస్తుంది అన్నారు అదేవిధంగా పూల సాగుకు ఒక హెక్టార్ కి 20000 రాయితీ వస్తుంది అని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ ఉద్యానవన సహాయకులు బి. శ్రీలేఖ ,ఆ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## బూదవాడ, పులికొండలో 'పొలం పిలుస్తోంది'

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలో బూదవాడ మరియు పులికొండ గ్రామాలలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం జరిపినట్లు చీమకుర్తి మండల వ్యవసాయాధికారి డి. వి. భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ మాట్లాడుతూ పచ్చిరొట్ట వాడుట వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. పచ్చిరొట్ట విత్తనాల పైర్లను పూత దశలో కలియదున్నడం వలన అందులో ఉండే నత్రజని పోషకం ప్రధాన పంటలకు ఉపయోగపడి ప్రధాన పంటలలో రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు.సజ్జ, కంది పంటలలో పాటించ వలిసిన పద్ధతులు గురించి వివరించారు. అన్నదాత సుఖీభవ పథకం, ఈ-కెవైసి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

